www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణాలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 172 | శుక్రవారం | 18, ఏప్రిల్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



## మెట్రో విస్తరణకు
# రూ.11,693 కోట్లు రుణమివ్వండి

- రాష్ట్రంలో అభివృద్ధికి ఊతమివ్వండి
- జైకా ప్రతినిధులతో సీఎం రేవంత్ భేటీ

హైదరాబాద్,ఏప్రిల్17(వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు నిధులను సమీకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం జైకాతో చర్చలు జరిపింది. జపాన్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ జైకా ఉన్నత యాజమాన్యంతో సమావేశమైంది. ముఖ్యమంత్రితో పాటు– ప్రభుత్వ ఉన్నతాధికారులు జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ షోహెయ్ హరా, ఆ సంస్థ సీనియర్ మేనేజర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెట్రో రైలు రెండో దశ, మూసీ పునరుజ్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు నుంచి అవుటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానించే రేడియల్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలని జైకాను కోరింది. పెట్టుబడిదారులను ఆకర్షించేలా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సానుకూల విధానాలు, ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా హైదరాబాద్ను అత్యంత ఆకర్షణీయమైన నగరంగా అభివృద్ధి చేసేందుకు చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రి ఈ సమావేశంలో వివరించారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రూ. 24,269 కోట్ల అంచనాలతో చేపట్టనున్న మెట్రో రైలు రెండో దశ ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్రం తుది పరిశీలనలో ఉన్నాయని జైకా బృందానికి వివరించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమయ్యే వ్యయంలో 48 శాతం.. అంటే రూ.11,693 కోట్లు–. రుణం అందించి మద్దతు ఇవ్వాలని కోరారు. భారత ప్రభుత్వ విదేశీ రుణ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం ఖచ్చితంగా పాటిస్తుందని చెప్పారు. మెట్రో తో పాటు– మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు మరియు కొత్త రేడియల్ రోడ్లకు నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నగరాన్ని న్యూయార్క్, టోక్యో లాంటి ప్రపంచ నగరాలతో సమానంగా అభివృద్ధి చేయాలనే తన ఆలోచనలను ముఖ్యమంత్రి వారితో పంచుకున్నారు. జైకాకు, తెలంగాణతో ఏళ్లకేళ్లుగా సంబంధాలున్నాయని జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ షోహెయ్ హరా అన్నారు. మెట్రో రైలు విస్తరణతో పాటు–, అర్హతలున్న ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు జైకా నుంచి ఆర్థిక సాయం పొందేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



## జపాన్ పర్యటనలో తొలిరోజే కీలక ఒప్పందం

- వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ ఆసక్తి
- ఫ్యూచర్ సిటీలో వేయికోట్ల పెట్టుబడికి అంగీకారం
- సిఎం రేవంత్‌తో కంపెనీ ప్రతినిధుల భేటీ

హైదరాబాద్,ఏప్రిల్17(వార్త వేదిక సూర్య): సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్

మిగతా 2లో..



## పుప్పాలగూడ పరిసరాల్లో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్

- 5 లక్షల మంది యువతకు ఉపాధి ప్రభుత్వ లక్ష్యం
- మొదటి దశలో ఏర్పాటు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన సమావేశమైన మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్17(వార్త వేదిక సూర్య): పుప్పాలగూడ పరిసరాల్లో సుమారు 450 ఎకరాల్లో మొదటి దశలో ఐటి నాలెడ్జ్ హబ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డిలు అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, పరిశ్రమల, రెవెన్యూ శాఖ కీలక అధికారులతో వారు సమావేశం

మిగతా 2లో..



## రాష్ట్రపతిని సుప్రీం ఎలా ఆదేశిస్తుంది..?

- రాజ్యాంగాధిపతినే నిర్దేశిస్తారా
- గవర్నర్ల తీర్పుపై ఉపరాష్ట్రపతి ఆగ్రహం

న్యూఢిల్లీ,ఏప్రిల్17(వార్త వేదిక సూర్య): గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి గడువును నిర్ణయించిన సుప్రీంకోర్టు ఇటీవలి తీర్పును ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ విమర్శించారు. అలాంటి ఆదేశం దేశ అత్యున్నత కార్యాలయం రాజ్యాంగ పాత్రను దెబ్బతీస్తుందని అన్నారు. న్యాయస్థానాలు రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. రాజ్యాంగం ఆర్టికల్ 145(3) కింద చట్టాన్ని అర్థం చేసుకునే అధికారాన్ని న్యాయవ్యవస్థకు ఇస్తుందని, కానీ కోర్టులు రాష్ట్రపతికి ఆదేశాలు జారీ చేయడానికి అధికారం ఇవ్వలేదని ఆయన

మిగతా 2లో..




## ఆక్రమిత కాశ్మీర్ నుంచి ఖాళీ చేయండి

- పాక్‌కు అల్టిమేటం ఇచ్చిన భారత్

న్యూఢిల్లీ,ఏప్రిల్17(వార్త వేదిక సూర్య): కశ్మీర్ గురించి పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ చేసిన వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం గట్టిగా జవాబు ఇచ్చింది. చట్టవిరుద్ధంగా ఆక్రమించిన కశ్మీర్ భూభాగాన్ని ఖాళీ చేయడమే కశ్మీర్ తో దాయాదికి ఉన్న సంబంధమని స్పష్టం చేసింది. ముందుగా ఆక్రమిత కాశ్మీర్‌ను కాళీ చేయాలని డిమాండ్ చేసింది. విదేశీ భూభాగం జీవనాడి ఎలా అవుతుందని, కశ్మీర్ భారత భూభాగం, అంతర్భాగమని తేల్చిచెప్పింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడారు పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ మాట్లాడుతూ..

మిగతా 2లో..




## తెలంగాణ గ్రూప్-1 నియామకాలకు బ్రేక్

- పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించిన హైకోర్ట్

హైదరాబాద్,ఏప్రిల్17(వార్త వేదిక సూర్య): తెలంగాణ ఏర్పాటు అనంతరం తొలిసారి జరిగిన గ్రూప్-1 నియామక పక్రియకు బ్రేక్ పడింది. గ్రూప్-1 నియామక పక్రియను ఆపాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టులో విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపిక అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ఆదేశించింది. అయితే.. అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరికేషన్ మాత్రం కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. కాగా, గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలు

మిగతా 2లో..

## పేద ముస్లింల కోసమే
# వక్ఫ్ సవరణ బిల్లు

- వక్ఫ్ సవరణ చట్టం ఏ వర్గానికి వ్యతిరేకం కాదు
- పేద ముస్లింలకు వక్ఫ్ బోర్డు నుంచి ఎంత మేలు జరిగిందో అసదుద్దీన్ ఓవైసీ, రాహుల్ గాంధీ చెప్పగలరా?
- భా.జ.పా. రాష్ట్ర కార్యాలయంలో జరిగిన "వక్ఫ్ సుధార్ జనజాగరణ అభియాన్" వర్క్‌షాప్‌లో కిషన్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్17(వార్త వేదిక సూర్య): వక్ఫ్ చట్టాన్ని సవరించి పేద ముస్లింలకు మేలు చేసేలా చర్యలు తీసుకుంటామని గతంలో బిజెపి హామీ ఇచ్చింది. ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టింది. ఈ బిల్లును రూపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం 2024 ఆగస్టులో జాయింట్ పార్లమెంటరీ కమిటీ (ను ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సుమారు 25 రాష్ట్రాల్లో పర్యటించి, కోటి మందికిపైగా మేధావులు, ప్రజల అభిప్రాయాలను సేకరించింది. అనంతరం కమిటీ ఇచ్చిన సూచనల ఆధారంగా నివేదిక సమర్పించి, పార్లమెంటులో 21 గంటల పాటు చర్చ జరిపారు. అసదుద్దీన్ ఓవైసీ, కాంగ్రెస్ నాయకులు చెప్పినట్లు వక్ఫ్ సవరణ చట్టం ఏ వర్గానికి వ్యతిరేకం కాదు.

మిగతా 2లో..

## ఈ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన
# ఖర్మ మాకు లేదు

- ప్రజలే విసిగిపోయి కూల్చడానికి సిద్ధం ఉన్నారు
- సుప్రీం తీర్పుతో సర్కార్ కళ్లు తెరవాలి
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్



హైదరాబాద్,ఏప్రిల్17(వార్త వేదిక సూర్య): తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ను కూల్చే ఆలోచన తమకు లేదని..అవసరమైతే ప్రజలే కూలుస్తారని,మాజీ మంత్రి కేటీ–ఆర్. అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలే ఆగ్రహంగా ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పింది నిజమేనన్నారు. కాంగ్రెస్ సర్కార్ ను కూలగొట్టేందుకు ప్రజలే చందాలు కూడా ఇస్తామంటున్నారని చెప్పారు. కానీ ఐదేళ్లు రేవంతే ఒసీఎంగా ఉండాలని తాను కోరుకుంటున్నానని చెప్పారు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన కర్మ కానీ అవసరం కానీ తమకు లేదన్నారు. సీఎంకు దమ్ముంటే సెక్యూరిటీ– లేకుండా గ్రామాల్లోకి రావాలి..అపుడే జనం ఏమనుకుంటున్నారో తెలుస్తదన్నారు. కొందరు పోలీసులు రేవంత్ రెడ్డి సైన్యంలా పనిచేస్తున్నారని అన్నారు. ఇష్టానుసారం కేసులు పెట్టిన వారిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా పనిచేస్తే పోలీసులు ఊచలు లెక్కించాల్సి వస్తదని హెచ్చరించారు. వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బిల్డర్లు తెలంగాణలోని సర్కార్ పట్ల అసంతృప్తిగా ఉన్నారని.. ప్రభుత్వాన్ని కూల్చాలంటూ తమకు సలహాలు ఇస్తున్నారని కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే..దీనిపై కాంగ్రెస్ నేతలు గట్టిగానే కౌంటర్ ఇవ్వడంతో మళ్లీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట మార్చి తమకు ప్రభుత్వాన్ని కూల్చాలనే ఆలోచన లేదని అన్నారు. ఈ క్రమంలో గురువారం తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ.. 'అధికార మదంతో విర్రవీగితే ప్రజాస్వామ్యంలో వారికితావు లేదన్నారు.

మిగతా 2లో..




## సోనియా, రాహుల్‌లపై మోదీ సర్కార్ కుట్రలు

- హైదరాబాద్ ఈడీ కార్యాలయం ముందు కాంగ్రెస్ ధర్నా
- రాహుల్‌కు ఇమేజీని తట్టుకోలేకే కుట్ర కేసులు
- మోడీ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్
- బిజెపి కుట్రల పార్టీ అన్న వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్17(వార్త వేదిక సూర్య): నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని

మిగతా 2లో..



## భూభారతితో ప్రతి రైతుకు భద్రత

- గతంలో ధరణిలో అనేక మోసాలు
- లోపాలు సరిదిద్ది పారదర్శక చట్టం తెచ్చాం
- భూభారతి సదస్సులో మంత్రి పొంగులేటి

నారాయణపేట,ఏప్రిల్17(వార్త వేదిక సూర్య): ధరణి చట్టం ద్వారా రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు భవిష్యత్తులో రాకుండా భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రైతులకు భద్రత కల్పిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భూములున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# రాష్ట్రపతిని సుప్రీం ఎలా ఆదేశిస్తుంది..?

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. రాజ్యాంగం ప్రకారం మీకు ఉన్న ఏకైక హక్కు ఆర్టికల్ 145(3) కింద రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడం. అక్కడ ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది న్యాయమూర్తులు ఉండాలని ఉపాధ్యక్షుడు అన్నారు. కాగా.. రాష్ట్ర గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట -టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్‌ఎన్ రవి ఆపి ఉంచడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. ఈ అంశంపై తాజాగా ఉప రాష్ట్రపతి వ్యాఖ్యానించారు.

# ఆక్రమిత కాశ్మీర్ నుంచి ఖాళీ చేయండి

(మొదటి పేజీ తరువాయి)

కశ్మీర్ విషయంలో మా వైఖరి సరైనది. ఆ ప్రాంతం మా జీవనాడి. దానిని మేం మర్చిపోలేమని వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే భారత్ స్పందన వచ్చింది. ఈ అంశంలో మనదేశం ఎప్పటికప్పుడు తన వైఖరిని బలంగా వినిస్తోంది. కఆక్రమిత కాశ్మీర్ నుంచి పాక్ వెళ్లిపోవడమే ఇప్పుడున్న ప్రధాన డిమాండ్ అన్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ లేకుండా జమ్మూకశ్మీర్ అసంపూర్ణమని గతంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. పొరుగుదేశం అక్కడ ఉగ్రవాద శిక్షణ శిబిరాలు నడిపిస్తోందని ఆరోపించారు. పాకిస్థాన్‌కు పీవోకే విదేశీ భూభాగం అవుతుందే తప్ప మరొకటి కాదని అన్నారు. అందుకే ఆ ప్రాంతంలో ఉగ్రవాద వ్యాపారాన్ని సాగిస్తోందన్నారు. ఇటీవల ఐరాస వేదికగా భారత్ ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. ఐక్యరాజ్య సమితిలో శాంతి పరిరక్షణ సంస్కరణలపై జరుగుతున్న చర్చల్లో జమ్మూకశ్మీర్‌పై అనవసర ప్రస్తావన తీసుకొచ్చిన దాయాదికి న్యూదిల్లీ గట్టిగా చురకలంటించింది. భారత కేంద్రపాలిత ప్రాంతమైన కశ్మీర్‌పై పాకిస్థాన్ ప్రతినిధి మరోసారి అనవసర వ్యాఖ్యలు చేశారు. ఇలా పదేపదే ఈ అంశాన్ని లేవనెత్తడం వల్ల వారు చేసే చట్టవిరుద్ధ వాదనలు నిజమైపోవు. ఇలాంటి ప్రయత్నాలతో వారు ప్రోత్సహిస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని సమర్థించుకోలేరు. జమ్మూకశ్మీర్ ఇప్పటికీ, ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. ఈ ప్రాంతంలోని కొంత భూభాగం ఇప్పటికీ పాక్ ఆక్రమణలోనే ఉంది. దాన్ని ఖాళీ చేయాల్సిందేనని ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ హితవు పలికారు.
ప్రపంచ ఉగ్రవాద కేంద్రంగా పాకిస్థాన్ గడించిన ఖ్యాతి.. ఆ దేశం ఎంత ప్రయత్నించినా పోదు. ఉగ్రదాడులకు పాల్పడినవారిని ఆ దేశం ఇప్పటికీ కాపాడుతోంది. ముంబయి ఉగ్రదాడుల కుట్రదారు తహవ్వుర్ రాణా అప్పగింత ఆ విషయాన్ని పాక్‌కు గుర్తుచేస్తుందని అని జైస్వాల్ అన్నారు.

# తెలంగాణ గ్రూప్-1 నియామకాలకు బ్రేక్

(మొదటి పేజీ తరువాయి)

జరిగినట్లు- తెలంగాణ హైకోర్టులో దాదాపు 20 పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. కేసు విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపి-కై-న అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని టీ-జీపీఎస్సీని ఆదేశించింది. దీంతో గ్రూప్ 1కు ఎంపికైన అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. ఇదిలావుంటే గ్రూప్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశికం రెడ్డి ఆరోపించారు. దీనిపై సిబిఐ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఒకే సెంటర్‌లో పరీక్షలు రాసిన వారంతా పాస్ కావడం, సెలెక్ట్ కావడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.

# భూభారతితో ప్రతి రైతుకు భద్రత

(మొదటి పేజీ తరువాయి)

అండగా ఉంటుందని పొంగులేటి అన్నారు. ధరణిలో తమ భూమి నమోదు కాలేదని భారాస నేతలే చెబుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం ఖాజీపూర్‌లో 'భూభారతి'పై ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. ధరణి లోపాలను సరిదిద్దాలని మాజీ మంత్రులు కోరుతున్నారు. వివరాలు తప్పుగా నమోదయ్యాయని చెబుతున్నారు. భూభారతి బిల్లు అసెంబ్లీలో పెడితే మాత్రం అడ్డుకునే ప్రయత్నం చేశారు. పేదలకు అండగా ఉండేందుకు ఈ చట్టం తీసుకువచ్చాం. భూ భారతి చట్టం దేశంలోనే రోల్‌మోడల్ కాబోతోంది. ధరణి అమలులో ఉన్నప్పుడు అధికారుల వద్దకే ప్రజలు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు అధికారులే ప్రజల వద్దకు వస్తున్నారు. ఒక్క రూపాయి లేకుండా దరఖాస్తు చేసే అవకాశం వచ్చింది. పేదలకు చెందిన వేల ఎకరాలను గత ప్రభుత్వం కొల్లగొట్టింది. గతంలో కొల్లగొట్టిన భూములపై ఆడిట్ చేసి పేదలకు పంచుతాం. అసైన్డ్ భూముల్లో సాగు చేసుకుంటున్న అర్హులైన పేదలకు ఇస్తాం. కోర్టులో లేని భూముల సమస్యలను భూభారతి ద్వారా పరిష్కరిస్తాం. గతంలో పాసు పుస్తకం ప్రకారం కాకుండా భూమి ఎక్కువో.. తక్కువో ఉండేదని పొంగులేటి అన్నారు. అయితే నాటి ధరణికి, నేటి భూభారతికి పోలికే లేదన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. పథకాల అమలును ప్రతిపక్షాలు ఓర్వడం లేదన్నారు. ధరణిలో సమస్యలున్నాయి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలే చెప్పారన్నారు. ధరణిని అడ్డం పెట్టు-కుని బీఆర్‌ఎస్ లక్షలాది ఎకరాలు కొల్లగొట్టిందని ఆరోపించారు. భూ భారతితో సమస్యలు తీరుస్తామన్నారు పొంగులేటి శ్రీనివాస్. ఒక్క పైసా చెల్లించకుండానే భూ సమస్యలు పరిష్కరిస్తున్నామని చెప్పారు. అధికారులే ప్రజల దగ్గరకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరిస్తారని చెప్పారు. పేదల కష్టాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతుల భూ సమస్యలను తెలుసుకోవడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో నాలుగు మండలాలు పైలట్ ఎంపిక చేసాం. మద్దూరు నేలకొండపల్లి ములుగు కామారెడ్డి జిల్లా కలెక్టర్లు అన్నీ మండల పర్యటించి భూభారతిపై అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారు. మే 1 నుంచి ప్రతి జిల్లాలో ఒక మండలాన్ని రాష్ట్రవ్యాప్తంగా మిగతా 28 జిల్లాలో పైలట్ మండలాలుగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారు. జూన్ 2న నాలుగు పైలెట్ మండలాల్లో భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు. మోడల్ మండలాల మాదిరిగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లోకి రెవెన్యూ అధికారులు సందర్శిస్తారని అన్నారు. స్థానిక నాయకులు, అధికారులు కార్యమ్రంలో పాల్గొన్నారు.

# పేద ముస్లింల కోసమే వక్ఫ్ సవరణ బిల్లు

మొదటి పేజీ తరువాయి..

గతంలో ఇచ్చిన హామీ మేరకు, ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్ము కశ్మీర్‌లో బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేశాం. శాంతి నెలకొంది. దేశంలో పేద ముస్లింల హితార్థంగా వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకొచ్చాం. బ్రిటిషర్ల హయాంలో ప్రవేశపెట్టిన వక్ఫ్ చట్టాన్ని 1954లో పునః ప్రవేశపెట్టారు. 1995లో మరింత మార్పులు చేశారు.అయితే, 2013లో యూపీఏ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ప్రజలను మభ్యపెట్టి వక్ఫ్ చట్టంలో మార్పులు చేసింది. వక్ఫ్ బోర్డు అధికారాలను అపరిమితంగా విస్తరించి, భూములను ఏకపక్షంగా స్వాధీనం చేసుకునే అవకాశం కల్పించారు.

దేశంలో రైల్వే, రక్షణ శాఖల తర్వాత అత్యధిక భూములు వక్ఫ్ బోర్డు పరిధిలో ఉన్నాయి. కానీ, ఆ భూముల ఆదాయం పేద ముస్లింలకు ఉపయోగపడలేదు. వక్ఫ్ బోర్డు లాభం మజ్లిస్ పార్టీ నాయకులు, మతపెద్దలు, ల్యాండ్ గ్రాబర్లు, రియల్ ఎస్టేట్ కంపెనీలు మాత్రమే పొందారు. పేద ముస్లింలకు వక్ఫ్ బోర్డు నుంచి ఎంత మేలు జరిగిందో అసదుద్దీన్ ఓవైసీ, రాహుల్ గాంధీ చెప్పగలరా? ల్యాండ్ మాఫియా ప్రచారానికి మద్దతు తెలుపుతున్నారు. వాస్తవానికి వక్ఫ్ బోర్డు ఆదాయం పేద ముస్లింలకు ఉపయోగపడడం లేదు. 2006లో వక్ఫ్ ఆస్తుల పరిమాణం 4.9 లక్షల ఎకరాలు కాగా, ఆదాయం రూ. 160 కోట్లు మాత్రమే వచ్చింది. 2013లో అది రూ. 166 కోట్లకు మాత్రమే చేరింది. భూముల విలువ పెరిగినా, వక్ఫ్ బోర్డు ఆదాయం ఎందుకు పెరగలేదో సమాధానం చెప్పాలి. కేంద్ర ప్రభుత్వం అంచనా ప్రకారం వక్ఫ్ ఆస్తులను సక్రమంగా వినియోగిస్తే ప్రతి సంవత్సరం రూ. 12 వేల కోట్ల ఆదాయం రావచ్చు. ఈ ఆదాయాన్ని పేద ముస్లింలకు వినియోగిస్తామని హామీ ఇచ్చింది. గతంలో వక్ఫ్ భూములపై కొంతమంది రాజకీయ, మత నాయకుల పెత్తనం ఉండేది. వారు లాభాన్ని దొడ్డిదారిన వినియోగించేవారు. ఇకపై వక్ఫ్‌గా క్లెయిమ్ చేసే ప్రభుత్వ ఆస్తులన్నింటినీ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పరిశీలించి, సర్వే చేసి వాటి హక్కును నిర్ధారించాల్సి ఉంటుంది. వక్ఫ్ చట్టంపై కొందరు నాయకులు మతాల మధ్య ఘర్షణలు రేపే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణలో వక్ఫ్ బోర్డు పరిధిలో 77 వేల ఎకరాల భూమి, 35 వేల ప్రాపర్టీలు ఉన్నాయి. వాటి ఆదాయ వివరాలు రేవంత్ రెడ్డి, ఓవైసీ చెప్పాలి. పేద ముస్లింలకు ఎంత సహాయం చేశారో చెప్పాలి. వక్ఫ్ ఆస్తులను కాంగ్రెస్ ముస్లిం నాయకులు, మజ్లిస్ నేతలు తమ రాజకీయ అధికారం పెంచుకునేందుకు వినియోగించుకున్నారు.

వక్ఫ్ బోర్డు పరిధిలో బినామీ పేర్లతో వందల కమ్యూనిటీ హాళ్లు నిర్మించారు. వాటి ఆదాయం దారుస్సలాంకు ఉపయోగించబడుతోంది. పేద ముస్లింలకు ప్రయోజనం లేదు. అందుకే వక్ఫ్ సవరణ చట్టం ద్వారా పారదర్శకతతో కూడిన మార్పులు తీసుకురావడం జరిగింది. ఇకపై వక్ఫ్ భూములన్నింటినీ డిజిటలైజ్ చేసి, ప్రతి సంవత్సరం ఆడిట్ చేసి, జియో ట్యాగింగ్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుంది. ఓవైసీ, కాంగ్రెస్ నాయకులు ధైర్యముంటే.. గత 75 సంవత్సరాలుగా వక్ఫ్ బోర్డుతో ఎంతమందికి న్యాయం చేశారో చెప్పాలి.ట్రిపుల్ తలాక్ చట్టాన్ని రద్దు చేసి ముస్లిం మహిళలకు రక్షణ కల్పించిన ప్రభుత్వం మోదీ ప్రభుత్వమే. వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని మెజారిటీ ముస్లిం సమాజం స్వాగతిస్తోంది.

నరేంద్ర మోదీ ప్రభుత్వం చిత్తశుద్ధితో, దేశ హితాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ చట్టంలో మార్పులు చేసింది. అసదుద్దీన్, రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు ముస్లింల ఓటుబ్యాంకు కోసం తప్పుడు ప్రచారం చేస్తూ, వక్ఫ్ ఆస్తులను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. మసీదుల నిర్వహణ వేరు, వక్ఫ్ భూముల నిర్వహణ వేరు. ఈ రెండింటిని కలిపి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయవద్దని హెచ్చరిస్తున్నాం.

వక్ఫ్ బోర్డు పరిధిలో మసీదులు ఉండవు. వాటికి వేరు కమిటీలు ఉన్నాయి. అలాగే ఎండోమెంట్ భూములు వేరు, టెంపుల్ కమిటీలు వేరు. ఈ విషయాలను లింక్ చేయొద్దు.వక్ఫ్ సవరణ చట్టానికి మద్దతుగా ముస్లిం సమాజం పెద్ద సంఖ్యలో మోదీ గారికి అండగా నిలుస్తోంది.

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ వర్క్‌షాప్ అనంతరం జిల్లాల స్థాయిలో సమావేశాలు నిర్వహించి ప్రజల అనుమానాలు నివృత్తి చేస్తుంది. వక్ఫ్ సవరణ చట్టానికి ప్రజల మద్దతు పొందేలా పనిచేయాలని కోరుతున్నాం.

# పుప్పాలగూడ పరిసరాల్లో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్

మొదటి పేజీ తరువాయి..

నిర్వహించారు. పుప్పాలగూడ పరిసరాల్లో ఎమ్మెల్యే లు, ఎంపీలు, ఐఏఎస్ అధికారుల కోసం ప్రభుత్వం గతంలో స్థలాలు కేటాయించింది. వీరితోపాటు రెవిన్యూ అధికారులు, స్పెషల్ పోలీస్ మ్యూచువల్ కో-ఆపరేటివ్ సొసైటీ తదితర సొసైటీలకు సుమారు 200 ఎకరాలకు పైచిలుకు భూమిని ప్రభుత్వం కేటాయించింది. పుప్పాలగూడ పరిధిలో సొసైటీలకు కేటాయించిన భూములను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అధికారులు సబ్ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు.

ఈ భూమికి పక్కనే ఇండస్ట్రియల్ కార్పొరేషన్ కు సంబంధించిన సుమారు 250 ఎకరాల విస్తీర్ణం ఉన్నట్లుగా అధికారులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. మొత్తంగా మొదటి దశలో ఐటి నాలెడ్జ్ హబ్ అభివృద్ధికి సుమారు 450 ఎకరాలు అందుబాటులో ఉంది అని చెప్పారు. మొదటి దశలో ఏర్పాటు చేయబోతున్న ఐటీ హబ్ ద్వారా ఐదు లక్షల మంది యువతకు ఉపాధి లభిస్తుందని అధికారులు మంత్రుల బృందానికి సూచించారు.

కాంగ్రెస్ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హయాంలో హైటెక్ సిటీకి శంకుస్థాపన జరిగింది, ఆ తర్వాత నాలెడ్జ్ హబ్ ఏర్పాటయింది, ఆ తర్వాత ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ రూపు దిద్దుకుంది. ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగాల్లో వచ్చిన ప్రతి మార్పులో హైదరాబాద్ భాగస్వామి అయిందని, ఇప్పుడు కూడా ఐటీ రంగంలో AI టెక్నాలజీలో వేగంగా వస్తున్న మార్పును హైదరాబాద్ అందిపుచ్చు కోవాలని మంత్రుల సబ్ కమిటీ నిర్ణయించింది.

హైదరాబాద్ ఆర్థిక అభివృద్ధిలో సుస్థిర స్థానాన్ని ఇప్పటికే సాధించింది, హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకోవడం సాధ్యం కాదని ఆర్థికవేత్తలు స్పష్టం చేసిన విషయాన్ని మంత్రులు చర్చించారు. అభివృద్ధిని కొనసాగించే క్రమంలో పుప్పాలగూడలో 450 ఎకరాల్లో నాలెడ్జ్ హబ్ అభివృద్ధి చేస్తూ దశాబ్దాలుగా కొనసాగుతున్న హైదరాబాద్ ప్రగతిని వేగవంతం చేయాలని నిర్ణయించారు.

# జపాన్ పర్యటనలో తొలిరోజే కీలక ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీ-లో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇం-టె-ంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు.

జపాన్ కంపెనీలతో పాటు- ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ఎలాంట్లను ఏర్పాటు- చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పెట్టు-బడును ఆకర్షించే అంచనాలున్నాయి. మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టు-బడులను ఆకర్షించడంతో పాటు- నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ-కి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీ-లో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటు-లోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నారుదేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీ-గా ఫ్యూచర్ సిటీ- అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టు-బడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు. తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ , మొబిలిటీ- రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.

# సోనియా, రాహుల్‌లపై మోదీ సర్కార్ కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు హైదరా బాద్‌లో ధర్నా చేపట్టారు. ఏఐసీసీ పిలుపు మేరకు బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఈడీ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశ వ్యాప్తంగా బీజేపీ ఫాసిస్టు పాలన చేస్తోందని టీ-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా ఆరోపించారు. రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఇమేజ్ ఓర్వలేక మోదీ సర్కార్ అక్రమ కేసుల కుట్రలకు తెరలేపిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు నిజాలు తెలియాలని ధర్నా చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని ఈడీ ఆఫీసు ఎదుట ఇటీ- కాంగ్రెస్ ఆధ్వర్యంలో అందుకే ధర్నా చేశామని అన్నారు. ఈ ధర్నాలో మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పేపర్ అయిన నేషనల్ హెరాల్డ్ పేపరుకి రూ.90 కోట్లు రుణం ఇస్తే మనీలాండరింగ్ జరిగినట్లు ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగం గానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. మనీలాండరింగ్ కేసు కక్ష్య సాధింపు చర్యలేనని చెప్పారు. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదని స్పష్టం చేశారు. మోదీ హవా తగ్గుతున్న
క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్‌ను బద్నాం చేసేందుకు అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. గాంధీ కుటు-ంబం ఏనాడూ కేసులకు భయపడింది లేదని అన్నారు. స్వాతంత్య్ర ఉద్యమంలో పాల్గొన్నవారు బీజేపీ పార్టీలో ఒక్కరూ లేరని చెప్పారు. మోదీకి కనువిప్పు కలిగేలా దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా చేస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ ఒక ఫైటర్ అని అభివర్ణించారు. దేశ ప్రజా గొంతుక రాహుల్ గాంధీ అని కొనియాడారు. రాహుల్ సంకల్పం ముందు ఈ కుట్రలు, అక్రమ కేసులు బలాదూర్ అని చెప్పారు. కుల గణనతో రాహుల్ గాంధీ మోదీకి రాజకీయ మరణ శాసనం రాశారని ఆరోపించారు. బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ , సోనియా గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. ఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోదీ - అమిత్ షాకి అలవాటుగా మారిందని విమర్శలు చేశారు. గుజరాత్‌లో ఏఐసీసీ సమావేశాలతో బీజేపీ నేతల్లో వణుకు మొదలైందని అన్నారు. దేశం కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు అసమానమైనవని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సంగారెడ్డి పోస్టాఫీస్ వద్ద టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తదితరులు ధర్నా చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ ఛార్జ్ షీటులో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ ధర్నాలో సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీది క్షమించే గుణం.. మోదీ, అమిత్ షాలది కుట్ర గుణమని ఆరోపించారు. బీజేపీని అధికారంలోకి తెచ్చిన అద్వానీని ప్రధాన మంత్రిని ఎందుకు చేయలేదని అదే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ... మన్మోహన్ సింగ్‌ను ప్రధాన మంత్రిని చేశారని గుర్తుచేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు మోదీ, అమిత్ షాలకు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందని విమర్శించారు. స్వాతంత్య్ర సమరాన్ని ఉధృతం చేసేందుకు, ప్రజలను ఉద్యమానికి సమాయత్తం చేసేందుకు పుట్టిన పేపరే నేషనల్ హెరాల్డ్ అని జగ్గారెడ్డి గుర్తుచేశారు. నేషనల్ హెరాల్డ్ పెట్టినప్పుడు మోదీ, అమిత్ షాలు పుట్టనేలేదన్నారు. స్వాతంత్య్ర ఉద్యమంలో బీజేపీ నేతల పాత్ర లేదని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# ఈ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన ఖర్మ మాకు లేదు

(మొదటి పేజీ తరువాయి)

నిన్న సుప్రీంకోర్టులో వాదోపవాదాలు విన్న సగటు పౌరుడికి న్యాయస్థానాల పట్ల మరింత గౌరవం పెరిగింది' అంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు అధికారులను జైలుకు పంపినా తప్పు కాదు' అన్న వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ, ఇది ప్రభుత్వానికి పెద్ద నింద అని పేర్కొన్నారు. అలాగే ఆత్మాభిమానమున్న ఏ సీఎం అయినా ఇలాంటి పరిణామాల అనంతరం రాజీనామా చేస్తారు. కానీ, రేవంత్ రెడ్డికి ఆత్మాభిమానమే లేదు అంటూ విమర్శించారు. ఈ వివాదంలో పర్యావరణ ప్రేమికుల విజయం సాధించారని కేటీ-ఆర్ అన్నారు. ఈ భూముల యాజమాన్యంపై స్పష్టత వచ్చే వరకూ కట్టడాలు నిర్మించకూడదు, లీజుకు ఇవ్వకూడదు అని సెంట్రల్ కమిటీ- చెప్పింది. ఇది మేము గత వారం చెప్పిన మాటలే అని పేర్కొన్నారు. ఇది ఉద్దేశ్యపూర్వక విధ్వంసమని, స్వతంత్ర విచారణ సంస్థల ద్వారా దీనిపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. 'సీబీఐ, సీబీసీ లేదా సుప్రీంకోర్టు జడ్జీలతో విచారణ చేయించాలి. లేకుంటే మోడీ కూడా దీనిలో భాగం అనే అనుమానం ప్రజల్లో ఉత్పత్తి అవుతుంది అని హెచ్చరించారు. రోహిత్ వేముల ఘటన సమయంలో రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చారని గుర్తు చేసిన కేటీ-ఆర్, ఇప్పుడు మాత్రం రాహుల్ గాంధీ మౌనంగా ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. 'ఎప్పుడు పిలిచినా వస్తానన్నవాడు ఇప్పుడు మొహం చాటేస్తున్నాడు అని విమర్శించారు. గత ఏప్రిల్‌లో ప్రధాని మోడీ తెలంగాణలో ఆర్‌ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. ఏడాది తర్వాత అదే మోడీ పర్యావరణం పాడవుతోంది అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించాలి. సెంట్రల్ కమిటీ చెరువుల గురించి స్పష్టంగా మాట్లాడింది. చెరువుల్ని తాకట్టు- పెడతారా అని ప్రశ్నించింది. బీజేపీకి చెందిన ఆఇ÷ఎ కూడా దీనిపై ఉద్యమం చేసిందని అన్నారు. సుప్రీంకోర్టు ఇప్పటికే హెచ్చరికలు చేసింది. అయినప్పటికీ అత్యుత్సాహం చూపే అధికారులపై చర్యలు తీసుకోవాలని చూస్తున్నాం. అవసరమైతే మళ్లీ సుప్రీంకోర్టు వెళతాం అని ఆయన తెలిపారు. ఫార్ములా - ఈ కేసులో నేనే విధానపరమైన నిర్ణయం తీసుకున్నాను. అధికారులపై తప్పు తీయలేదని స్పష్టం చేశారు.

# టిడిపి బలోపేతం కోసం, పూర్వ వైభవం దిశగా కార్యకర్తలు నాయకులు కృషి చేయాలి

**- టిడిపి నియోజకవర్గ నాయకులు రుద్రవరం యాదగిరి.**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17.( వార్తా వేదిక సూర్య):** తెలుగుదేశం పార్టీలో నూతన ఉత్సాహంతో పునర్ వైభవం దిశగా కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని నకిరేకల్ నియోజకవర్గ నాయకులు రుద్రవరం యాదగిరి అన్నారు. చిట్యాల మండలంలోని పెద్ద కాపర్తి ,ఆరెగూడెం, వెలిమినేడు గ్రామాల్లో పర్యటిస్తూ జండా దిమ్మలకు నూతన రంగులు వేయించడం జరిగింది. ఈ సందర్భంగా రుద్ర వరం యాదగిరి మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో టిడిపి బలోపేతం కోసం కృషి చేస్తున్నట్టు వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ అంటే బడుగు, బలహీన వర్గాల నిరుపేదల పక్షాన నిలిచే పార్టీ తెలుగుదేశం పార్టీ ఒక నాయకుల తయారుచేసే కర్మాగారం లాంటిది అన్నారు.
నిరంతరం కొత్త నాయకులతోటి నిండి ఉంటుందని అన్నారు.
తెలుగు ప్రజల్లో గుండెల్లో బలంగా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీని, నకిరేకల్ నియోజకవర్గాల్లో అన్ని మండలాల్లో, అన్ని గ్రామాల్లో పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని రుద్రవరం యాదగిరి అన్నారు అదేవిధంగాఈ నెల 20న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు గ పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో జన్మదిన వేడుకలు నిర్వహిస్తామని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు ఎస్సీ సెల్ నాయకులు చింతా లక్ష్మణ్ చిట్యాల మండల పార్టీ



అధ్యక్షులు కొంపెల్లి అశోక్ మరియు మేడి చిన్న లింగయ్య ఉప్పలయ్య తిరుమలయ్య గోపాలు సర్దార్ సైదులు గౌడ్ గ్రామ మాజీ ఎంపీటీసీ చింతకింది భిక్షం సీనియర్ రాష్ట్ర లింగస్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

# వికలాంగులకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- తెలంగాణ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గోలి ప్రభాకర్**

**కట్టంగూర్ ఏప్రిల్ 17(వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 16 నెలలు దాటినా వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చుటలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకులు తెలంగాణ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గోలి ప్రభాకర్ విమర్శించారు వికలాంగుల చైతన్య కార్యక్రమంలో భాగంగా 10 వ రోజు సందర్భంగా గురువారం ఉదయం కట్టంగూర్ మండలంలోని మల్లారం బొల్లెపెల్లి గ్రామాలలో అయన పర్యటించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉన్న వికలాంగులను కలసి పింఛన్ పెంపుకోసం మరియు ఉచిత బస్సు ప్రయాణం, మరియు అర్హులైన వికలాంగుల అందరికి అంత్యోదయ రేషన్ కార్డు ద్వారా 35 కిలోల బియ్యం అందించాలని కోరుతూ ముఖ్యమంత్రి గారికి ఉన్న దరఖాస్తులను వారి నుండి సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలల్లో గెలవడం కోసం ఎన్నెన్నో హామీలు ప్రకటించి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చింది కానీ అధికారంలోకి వచ్చి 16 నెలలు అవుతున్నప్పటికి వికలాంగు



లకు ఇచ్చిన హామీలపై శ్రద్ధ పెట్టడం లేదు అన్నారు... బీజేపీ ఆధ్వర్యంలో ఇచ్చిన హామీల పట్ల వికలాంగులను అందరిని చైతన్య పరచి వారు అందరి చేత ముఖ్యమంత్రి గారికి దరఖాస్తులు పెట్టిస్తూ వారి చేతుల మీదుగా గ్రామ గ్రామాన స్వీకరిస్తున్నాము అన్నారు ఇట్టి దరఖాస్తులు అన్నిటిని రాష్ట్ర ముఖ్యమంత్రికి అందచేస్తామని తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం వికలాంగుల పట్ల నిర్లక్ష్యం విడనాడి వెంటనే అన్ని హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేసారు లేకపోతే జూన్ నెలలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాము అని చెప్పారు ఈ కార్యక్రమంలో గాయత్రీ నీలమ్మ సరిత సత్య నారాయణ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## పార్క్ వస్తువులు చెడిపోతున్నాయి

### -వెంటనే చర్య తీసుకోవాలి

**మైలర్ దేవ్ పల్లి,ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్‌లోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని టి.ఎన్.జీ.ఓస్ కాలనీ జిహెచ్ఎంసి పార్కులో వాచ్మెన్‌ను నియమించకపోవడం వల్ల పార్కులో ఉన్న వస్తువులు అనుసంధానత లేకుండా ఎవరి చేతికి వారు ఉపయోగించు కుంటున్నారు. కొన్ని వస్తువులు పూర్తిగా ధ్వంసమై, ఉపయోగానికి అర్హత కోల్పోయాయని స్థానికులు వాపోతున్నారు. స్థానికులు మాట్లాడుతూ ఈ పార్కు అందరికి ఉపయుక్తంగా ఉండాలంటే, కనీస భద్రత ఉండాలి. వాచ్మెన్ లేని పరిస్థితిలో ఇక్కడ ఉన్న వంటకాల వంటపాత్రలు, కుర్చీలు, వ్యాయామ పరికరాలు ఇలా ఎన్నో వస్తువులు వృథా అవుతున్నాయి అని తెలిపారు. పార్క్‌లో భద్రత కల్పించేందుకు వెంటనే వాచ్మెన్‌ను నియమించాలని, సంబంధిత అధికారులను స్థానికులు కోరుతున్నారు. ఈ సమస్యను అధికారులు త్వరగా పరిగణనలోకి తీసుకొని, తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారు

## నిజామాబాద్ జిల్లాలో గ్రామ అభివృద్ధి కమిటీలపై నిషేధం విధించాలి : లింగంగౌడ్

**సికింద్రాబాద్,ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలం తాళ్లరాంపురం గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటి కులవృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న వారిపై పెత్తనం చెలాయిస్తూ విడిసికీ డబ్బులు ఇస్తే నే కల్లు అమ్మాలని హుకుం జారీ చేస్తూ తరచూ గౌడ కులస్తులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.శ్రీరామనవమి సందర్భంగా కుంకు మార్చన కార్యక్రమానికి గౌడ ఆడబిడ్డలు



మందిరానికి వెళ్తే మీరు లోపలికి రావద్దని, ఇది గ్రామ అభివృద్ధి కమిటీ ఆదేశాలని ఆడబిడ్డలను మందిరం నుండి పూజారి పంపించడం ఇది సమాజానికి సిగ్గుచేటు అన్ని మండిపడ్డారు.అంతేగాకుండా ఈత వనాన్ని కూడా తగలబెట్టారని వాపోయారు.విడిసి పై పీడీ యాక్ట్ చట్టం తీసుకురావాలని వీడీసీ వ్యవస్థను రద్దు చేయాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.

## హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ముందు కాంగ్రెస్ నేతల ధర్నా

**ఎల్ బి నగర్, ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎదుట గన్ పార్క్ నుండి ఈడీ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ధర్నాలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు,




పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత వి. హన్మంతరావు, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ముద్దగోని రామ్మోహన్ గౌడ్ ఇతర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే భయందోళనలతో నేషనల్ హెరల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ తన చార్జిషీట్ లో చేర్చిందని ధ్వజమెత్తారు.రాహుల్ గాంధీకి దేశ వ్యాప్తంగా వస్తున్న ఆదరణను చూసి బీజేపీ ఓర్వలేకపోతుందని, రానున్న ఎన్నికల్లో బీజేపీ పార్టీకి పుట్టగతులు ఉండవనే ఆందోళనతో వారి ప్రతిష్టను మసకబార్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.
ఈడీ, సీబీఐ, ఐటీ లాంటి దర్యాప్తు సంస్థలతో గాంధీ కుటుంబాన్ని భయ పెట్టాలనుకుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోబోదని, మీ బెదిరింపులకు లొంగే ప్రసక్తే లేదని హెచ్చరించారు.గాంధీ కుటుంబ ప్రతిష్టను మసకబార్చాలనుకుంటే బీజేపీ పార్టీకి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఆనంద్ గౌడ్, బద్దుల వేణు యాదవ్, వెంకట్ రాంరెడ్డి, జేబీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామకంఠం ఓపెన్ స్థలంలో నిర్మాణాలు చేపట్టకుండా పండుగలకు వాడుకోవచ్చు

### - ఎమ్మార్వో గౌతమ్ కుమార్

**మొయినాబాద్, ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** గ్రామ కంఠాలలో ఉన్న ఖాళీ స్థలాన్ని అన్ని వర్గాల ప్రజలు వాడుకోవచ్చని మొయినాబాద్ ఎమ్మార్వో గౌతమ్ కుమార్ తెలిపారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు రెవిన్యూ లోగల గ్రామంకంఠం స్థలంలో క్రిస్టియన్ వర్గానికి చెందిన వారు నిర్మాణాలు చేపడుతున్నారని వాటిని అడ్డుకోవాలని మున్సిపల్ కమిషనర్ ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.. గురువారం ఇదే విషయమై ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఆర్డివో చంద్రకళ, ఎమ్మార్వో గౌతమ్ కుమార్ లకు ఈస్టర్ పండుగ ప్రాముఖ్యత మేరకు గ్రామకంఠం స్థలాన్ని వాడుకుంటామని తెలుపడంతో అనుమతినిచ్చినట్లుగా తెలిసింది.

## మణికొండ మున్సిపాలిటీలో కుప్పలుకుప్పలుగా పేరుకుపోతున్న సమస్యలు - పట్టించుకోని అధికారులు

### - బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** మణికొండ మున్సిపాలిటీలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా అధికారులు వాటిని పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని గురువారం లాలమ్మ గార్డెన్స్ రోడ్డు నెంబర్ 3లో పర్యటించారు. ఇండ్ల మ్యధ్యలో ఉన్న ఖాళీ స్థలాలలో పాములు ఉన్నాయని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారన్నారు. శ్రీరామ్‌నగర్ వీధి నెంబర్ 4లో సైతం సంద ర్శించి మొదట్లోనే కుప్ప తోట్టిగా పరిణీత చెందినట్లు చెత్తచెదారంతో వీధి మొత్తం ఉన్నదని, ఎప్పుడో కాలనీ మొదట్లో చిన్నపాటి పైపులైన్ డ్రైనేజీ వేయడం జరిగిందన్నారు. ఈ డ్రైనేజీ పైపులైన్ ప్రస్తుతం సరిపోవడం లేదని ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. డ్రైనేజీ పైపులైన్‌ను మార్చి కొత్త పైపులైన్‌ను వేయాలన్నారు. వీధిదీపాలు సరిగ్గా వెలడం లేదని వీటిని మరమ్మత్తులు చేయాలన్నారు. పవర్ ఫ్లక్చ్యుయేషన్ తీవ్రంగా ఉన్నదని




వాపోతూ అందువలన ఇంటిలోని విలువైన పిరకాలు దెబ్బతింటు న్నాయన్నారు. ఇంటి ముందు వివిధ రకాల కే బుల్ వైర్లతో ముడిపడి ఉన్నాయన్నారు. చెట్టులేమో ట్రిమ్మింగ్ చేయనందున సమస్యలు ఇబ్బడిముబ్బడి అవుతున్నాయన్నారు. మణికొండ మున్సిపాలిటీకి ఆదాయాన్ని సమకూర్చడానికి ఆస్తిపన్ను జీహెచ్ఎంసీ కంటే రెండుమూడు రెట్లు పెంచడంపై ఉన్న శ్రద్ధ అధికారులను ప్రజల బాగోగులపై లేదని తీవ్ర అసంతృప్తితో అభిప్రాయాన్ని వెల్లగక్కారు. కుక్కలమయమైన వీధి దారుల గుండా వెళ్లడం పిల్లలకు, పెద్దలకు గగనమైనదని వాపోయారు. మంచినీటి సరఫరా వేలాపాలాలేకుండా లైన్‌మెన్‌ల ఇష్టారాజ్యాంగా సాగుతున్నదని స్థానిక ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు నెంబర్ 3లో నీటి సరఫరా సమయంలో లీకేజీ వస్తుందని తెలిపినను అధికారులు అశ్రద్ధ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ ముక్తకంఠంతో తెలియజేసిన విషయాలపై రేణుకా ఎల్లమ్మ గుడికి ఎదురుగా వైన్‌షాపు, ఇటు వైపు బార్ అండ్ రెస్టారెంట్ మధ్యలో హోటల్‌కు అనుమతి ఇవ్వడంతో అట్టి కూడలి సాయంత్రం కాగానే కిక్కిరిసిన వాహనాలతో వెళ్లడానికి స్థలం సరిపోక ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నా రన్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించా లన్నారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్‌రావు, బుద్ధోలు బాబు, మాల్యాద్రినాయుడు, ఉపేంద్రనాథ్‌రెడ్డి, సంఘం శ్రీకాంత్, హరి, యాలాల కిరణ్, భానుచందర్, బొడ్డు శ్రీధర్, రాజు, బాలాజీ తదితరులున్నారు.

## తాగునీటి కోసం ఉద్యమానికి దిగిన నాయకులు

### - ప్రభుత్వంపై విమర్శలు వెల్లువ

**మైలర్‌దేవ్‌పల్లి,ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ముఖ్య నాయకుల సమావేశం కాటేదాన్ లోని పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్ అధ్య క్షతన జరిగింది. ఈ సమావేశంలో సర్కిల్ ప్రజలు వేసవి మొదల కముందే తాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటింటికి సరఫరా అవుతున్న నీరు గంటసేపు మాత్రమే రావడంతో పాటు లో ప్రెషర్ వల్ల త్రాగడానికి కూడా తగిన నీరు రావడం లేదు. అంతేకాదు, అన్ని డివిజన్లలో డ్రైనేజ్ వ్యవస్థ సరిగ్గా లేక మురుగు నీరు రోడ్లపైకి రావడం, కొంత ప్రాంతాల్లో మంచి నీటి లైన్‌తో డ్రైనేజ్ లైన్ కలవడం వల్ల కలుషిత నీరు ప్రజలకు అందుతోంది. ఈ నేపథ్యంలో, ఈ సమస్యలను పరిష్కరించేందుకు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి



తీసుకెళ్లేందుకు తేదీ 19 వ తేదిన (శనివారం) ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు బుద్వేల్ సమీపంలోని సర్కిల్ వాటర్ వర్క్స్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు కూడా స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరుతూ, సర్కిల్ స్థాయి రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ మైలార్డ్ దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డ, జిల్లా కార్యదర్శి మొంద్రా కొమురయ్య, జోగి రవి, కాడెం సుధాకర్,అడిగా రాజు, డి. సత్యనారాయణ,సోల్కర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి,ఎన్.జగన్, రావుల భాస్కర్, రాచూరి రాజశేఖర్, అడికె జనార్ధన్, ఎస్. విజయ్ కుమార్, జి. బాబురావు, నిఖిల్, ఎస్. వెంకటేష్, బుచ్చిరెడ్డి, వెంకటరమణ గుప్తా, బొమ్మరాజు నరసింహా, మధుసూదన్ రెడ్డి, ఎడ్లకాడి రవి తదితరులు పాల్గొన్నారు.

## స్వాతి రెసిడెన్సీ దగ్గర ఆగిన ట్రంక్‌లైన్ పనులు ప్రారంభం

### - ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్‌బి నగర్, ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని స్వాతి రెసిడెన్సీ దగ్గర ఆగిన ట్రంక్ లైన్ పనులు ప్రారంభించారు. ఈ పనులు సకాలంలో పూర్తి అయితే చుట్టుప్రక్కల దాదాపు పది కాలనీ వాసులకు వరదనీటి సమస్యల నుంచి పూర్తి స్థాయిలో విముక్తి కలుగుతుంది. అని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు.

గురువారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని స్వాతి రెసిడెన్సీ దగ్గర గత సంవత్సరన్నర క్రితం ఆగిపోయిన ట్రంక్ లైన్స్ పనులు మళ్ళీ ప్రారంభం చేస్తున్న నేపథ్యంలో గురువారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధికారులు మరియు స్థానిక చుట్టుప్రక్కల కాలనీ వాసులచే ఆ ప్రదేశాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా చుట్టుపక్కల కాలనీవాసులు (బాలాజీ నగర్,ఫేస్.2, లక్ష్మీ భవాని కాలనీ,టీ నగర్, కె.వి.ఎన్.రెడ్డి కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీ, అంజలి రెసిడెన్సీ, స్వాతి రెసిడెన్సీ, లక్ష్మీ ప్రసన్న కాలనీ, ఆదర్శ్ నగర్, పవన్ గిరి, ఎల్లారెడ్డి ఫేస్.2 తదితర కాలనీలు) హాజరయ్యారు.దానిలో భాగంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఈ ట్రంక్ లైన్ పనుల్లో భాగంగా పక్కన ఉన్న ఒక ప్రైవేట్ స్థలంలో నుంచి అట్టి డ్రైన్స్ వెళుతున్న నేపథ్యంలో ఆ ప్రైవేటు స్థల యజమానిని ఒప్పించి ట్రంక్ లైన్ నిర్మాణం కోసం మీ యొక్క సహాయ, సహకారాలు అందించాలని కొరడం జరిగింది.



దానికి వారు సానుకూలంగా స్పందించి స్థలం ఇవ్వడానికి ఒప్పుకోవడం జరిగింది.అయితే కొందరు నాయకులు ఆ స్థల యజమానిని బెదిరించి అట్టి స్థలం ఇవ్వొద్దని వారికి తెలిపినా నేపథ్యంలో వారు ఆ ట్రంక్ లైన్ పోవడానికి నిరాకరించారు అని తెలిపారు.

మరోసారి అట్టి ప్రైవేటు యజమానులచే పలు దఫాలుగా మాట్లాడి స్థలం ఇవ్వడానికి ఒప్పించడం జరిగింది.ఎన్నో అడ్డంకులు అధిగమించి ప్రస్తుతం పనులు ప్రారంభం కావడం ఎంతో సంతోషంగా వుందని తెలిపారు. అలాగే అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ట్రంక్ లైన్ పనుల్లో ప్రస్తుత స్థితిగతులు చూసుకొని ట్రంక్ లైన్ పనుల్లో సరిఅయిన ఎత్తుపల్లాలు చూసుకొని పనులు ప్రారంభం చేయాలని ఆదేశించారు. ట్రంక్ లైన్ ఔట్ లేట్ ఏర్పాటు చేయించి మీకు డ్రైన్స్ సమస్యలు తీర్చుతామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం అని,పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులకు తనవంతు సహాయసహకారాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పోచపోయిన జగదీష్ యాదవ్, చంద్రారెడ్డి, నర్సింగ్ గౌడ్, అనిల్ కుమార్, నాగార్జున రెడ్డి మరియు వాటర్ వర్క్స్ అధికారులు రాజు, బిల్డర్ జగన్ మోహన్ రెడ్డి, పలు కాలనీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్,ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అధ్వర్యంలో సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బీ.ఆర్.ఎస్. పార్టీ సర్వ సభ్య సమావేశం గురువారం సితాఫలమండీ లో జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మారావు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా పుట్టిన బీ.ఆర్.ఎస్.పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పార్టీ పండుగను ఈ నెల 27 వ తేదీన ఘనంగా జరుపుకున్దామని అన్నారు. 27 వ తేదీన ఉదయం 10.00 గంటలకు అన్ని డివిజన్ లలో తోరణాలు, జెండాలతో అత్యంత సుందరంగా అలంకరణ చేసి జెండాలను ఆవిష్కరించాలని కోరారు. వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి లో జరిగే పార్టీ రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బీ.ఆర్.ఎస్.నాయకత్వాన్ని బలపర్చాలని పద్మారావు గౌడ్ పిలుపునిచ్చారు. 10 లక్షల మందితో ఎల్కతుర్తి సభను బీ.ఆర్.ఎస్. నాయకత్వం నిర్వహిస్తోందని, సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి కూడా భారీగా కార్యకర్తలు, జనం తరలి వెళ్ళాలని, అడ్డగుట్ట, తార్నాక, మెట్టుగూడ, సితాఫలమండీ, బౌద్ధనగర్ డివిజన్ల నుంచి భారీగా వాహనాల్లో



జనం తరలి వెళ్ళాలని, తను కూడా జనం వెంటే ఉంటానని తెలిపారు.10 సంవత్సరాల బీ.ఆర్.ఎస్. ప్రభుత్వ పాలనను చూసిన ప్రజలు మళ్ళీ బీ.ఆర్.ఎస్. ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారు. 16 నెలల పాలనతోనే అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం తో విసిగిపోయారని, కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని కోరారు. కార్పొరేటర్లు కంది శైలజ శ్రీకాంత్, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, సామల హేమ, రాసూరి సునీత రమేష్, నేతలు ఆలకుంట హరి, లింగాని శ్రీనివాస్, కరాటే రాజు, కంది నారాయణ, గుర్రం పవన్ కుమార్ గౌడ్, రాజ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ప్రతి కార్యకర్త సంఘటితంగా ముందడుగు వేయాలి..

- హరీష్‌రావును మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొంపల్లి జగదీష్ నేత
- బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేదాం
- బిఆర్ఎస్ పార్టీ మైలర్ దేవ్ పల్లి డివిజన్ లో బలంగా తయారవుతుంది

**మైలర్‌దేవ్‌పల్లి,ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొంపల్లి జగదీష్ నేత గురువారం నాడు మాజీ ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును నానక్ రామ్ గూడలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి సన్మానించారు.



ఈ సమావేశంలో మాట్లాడుతూ హరీష్ రావు పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రతి కార్యకర్త ఆదర్శంగా నిలవాలి. ప్రజల సమస్యల పట్ల నిబద్ధతతో, పట్టుదలతో పనిచేయాలి అని అన్నారు. అలాగే పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు సమష్టిగా పని చేయాలంటూ పిలుపునిచ్చారు.

ముఖ్యంగా మైలర్‌దేవ్‌పల్లి వంటి కీలక డివిజన్లలో పార్టీ కార్యకలాపాలు మరింత ఉత్సాహంగా సాగాలని సూచించారు.ఈ సందర్భంగా కొంపల్లి జగదీష్ నేత మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు నుంచి మార్గదర్శనం పొందడం గర్వంగా భావిస్తున్నాను. ఆయన సూచనలు మాకు ప్రేరణగా నిలుస్తాయి. పార్టీ పునర్బలానికి మేమంతా కృషి చేస్తాము. రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ప్రతి కార్యకర్త సంఘటితంగా ముందడుగు వేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి వెంకటేష్, సంతోష్ శెట్టి, కృష్ణ ముదిరాజ్, సింహాచలం తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ జిల్లా 2వ మహాసభను జయప్రదం చేయాలి



**బొమ్మలరామారం,ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** ఈనెల 29న యాదగిరిగుట్టలో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య(ఏ ఐ వై ఎఫ్) జిల్లా 2వ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పే పేరబోయిన మహేందర్ లు కోరారు. గురువారం మండల కేంద్రంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా సమావేశాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..యాదగిరి గుట్ట పట్టణంలోని లక్కి ఫంక్షన్ హాల్ లో ఈనెల 29న జరిగే 2వ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. దేశంలో పెరుగుతున్న మత ఛాందసవాదానికి వ్యతిరేకంగా లౌకిక శక్తుల ఐక్యత కొరకు యువత పనిచేయాలన్నారు. దేశ సమగ్రత సమైక్యతను కాపాడుటకు యువత ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. యువత ఎదుర్కొం టున్న సమస్యల పైన రాజీలేని పోరాటాలు నిర్వహించడానికి ఈ మహాసభలు నాంది కావాలని సూచిం చారు.పని హక్కు ప్రాథమిక హక్కుగా గుర్తించాలని ,సమగ్ర యువజన విదానం కోసం పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం ఏఐవై ఎఫ్ నని, ,ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలన్నారు.

యాదగిరిగుట్టలో జరిగే జిల్లా మహాసభకు యువకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో కల్లెపల్లి మహేందర్, గోపగాని రాజు,ఏఐవైఎఫ్ మండల కన్వీనర్ తుమ్మల జ్యోతి,శ్రీను నాయక్ ,ప్రశాంత్ నాయక్ ,టి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుని అకౌంట్లో తొలి విడత లక్ష రూపాయలు జమ




### ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఎల్లు సంధ్య

**మోత్కూరు, ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఇటీవల 46 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. ఈ క్రమంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. మొదటి విడతగా బేస్ మెంట్ రాగానే బిల్లు లబ్ధిదారు అకౌంట్లో వెంటనే జమ్మ అవుతున్నాయని అదే గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఎల్లు సంధ్య గురువారం మోత్కూరు విలేకరులకు తెలిపారు. తమకు సొంత ఇల్లు లేదని, ఖాళీ స్థలం ఉండటంతో ఇందిరమ్మ ఇంటికి దరఖాస్తు చేయగా తమకు ఇల్లు మంజూరైందని చెప్పారు.

ఈ దశలో ఇంటి నిర్మాణం మొదలు పెట్టాలని తాను బేస్ మెంట్ లేపగానే అధికారుల దృష్టికి తీసుకుపోయినట్లు తెలిపారు. తమ బేస్ మెంట్ లేవెల్ ను అధికారులు పరిశీలించి తన అకౌంట్లో ఖాతాలో 100000(లక్షా) రూపాయలు జమ చేశారని సంధ్య హర్షం వ్యక్తం చేశారు. గత 10ఏళ్లుగా ప్రభుత్వ ఇండ్ల కోసం ఎదురుచూశామని కానీ.... అప్పుడు తమ గ్రామానికి ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేదని.. నేడు తమ కలలుగా మిగిలిన సొంతింటి ఆశయాన్ని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న ముందడుగు చారిత్మకరమైన నిర్ణయమన్నారు. పైలట్ ప్రాజెక్టుగా మా గ్రామాన్ని ఎంపిక చేయడమే కాకుండా నమ్మకంగా, ప్రజల అభివృద్ధికి, పాటుపడుతున్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సహకారం ఎప్పటికీ రుణం తీర్చుకోలేమని సంధ్య అన్నారు.

ఎమ్మెల్యే తీసుకున్న నిర్ణయం పట్ల పాటిమట్ల గ్రామస్తులు ఆనందంలో ఉన్నారని ఆయన తీసుకున్న నిర్ణయం మా సొంతింటి కల నెరవేరుతుందని సంతోషం వ్యక్తం చేశారు.

# గంజాయి డ్రగ్స్ నివారణ కోసం ప్రత్యేక బృందాలను కేటాయించాలి



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** జిల్లాలో వందల కోట్ల విలువ చేసే డ్రగ్స్, గంజాయి పట్టుబడుతున్న అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని, దీనిపై ప్రత్యేకమైన బృందాలను ఏర్పాటు చేయాలని డివైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధు కృష్ణ, గడ్డం వెంకటేష్ లు డిమాండ్ చేశారు . డి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర గురువారం భూదాన్ పోచంపల్లి మండలానికి చేరుకుంది . మండలంలోని ధర్మారెడ్డి పల్లి, వంకమామిడి, దంతురు, జబ్లక్ పల్లి, దో తి గూడెం, భీమనపల్లి, పోచంపల్లి గ్రామాల్లో సైకిల్ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో అనేకమంది యువకులు గంజాయి బెట్టింగ్ డ్రగ్స్ అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు ప్రభుత్వాలు నిరంతరం అవగాహన సదస్సులు, దీర్ఘకాలిక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. పాలక ప్రభుత్వాలు యువతకు ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఆన్లైన్ బెట్టింగులు రద్దు చేయడంలో యువతకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని , డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణ కోసం అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో. డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కవిడే సురేష్, జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక జగన్, బండారు శ్రవణ్, ఎండి సోహెల్ , సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు , సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి , సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, పగిళ్ల లింగారెడ్డి, ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్ , హర్షవర్ధన్ రెడ్డి చుక్క రజినీకాంత్ వంగూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మే 20న జరిగే దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయండి

### సిఐటియు జనరల్ బాడీ సమావేశంలో కల్లూరి మల్లేశం, సిఐటియు జిల్లా కార్యదర్శి




**చౌటుప్పల్ ఏప్రిల్ 17 (వార్తా వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20 న జరిగే దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం రోజున సిఐటియు చౌటుప్పల్ మండల జనరల్ బాడీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు యండి పాషా అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్లూరి మల్లేశం మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ స్వాతంత్రానికి పూర్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని తెలియజేశారు.

నేటికి 29 కార్మిక చట్టాని రద్దు చేసి కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు.8 గంటలు ఉన్న కార్మికుల శ్రమ కాలాన్ని 12 గంటలకు పెంచిందని దుయ్యబట్టారు.

యూనియన్ల ఏర్పాటు చేసుకోవాలంటే కార్మికుల అవసరాన్ని బట్టి కాకుండా అధికారికి ఇష్టం ఉంటే యూనియన్ ఏర్పాటు చేయవచ్చు అనే పరిస్థితి ఇచ్చి యాజమాన్యాల చేతిలో యూనియన్ ని పెట్టిందని విమర్శించారు.

కార్మికుల సమ్మె హక్కును ప్రశ్నార్ధకం చేసిందని మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు. కార్మికుల కనీస వేతనాలపై, స్కీం వర్కర్స్ సమస్యలపై, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై పట్టించుకోని మోదీ ప్రభుత్వం కార్పొరేట్ లకు మాత్రం నేటికి 16 లక్షల 35 వేలకోట్లు కోట్లు మాఫీ చేసిందని విమర్శిం చారు. దేశ వ్యాపితంగా సిఐటియు, ఏఐటీయూసీ, ఐ యన్ టి యు సి, హెచ్ యం యస్, ఐఎఫ్టీయు, టి ఆర్ యస్ కె వి లాంటి జాతీయ, రాష్ట్ర కార్మిక సంఘాలు ఈ సమ్మెలో పాల్గొంటున్నాయని కార్మిక హక్కుల కోసం జరిగే ఈ సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యండి పాషా అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో మండల కన్వీనర్ ఆదిమూలం నందీశ్వర్, జిల్లా కమిటి సభ్యులు బత్తుల దాసు, ప్రతిష్ట యూనియన్ నాయకులు జనరల్ సెక్రటరీ గడ్డం వెంకటేశం , భవన నిర్మాణ సంఘం నాయకులు కలకుంట్ల శివ , నెల్లికంటి నర్సింహ ,జాజుల భిక్షపతి , ట్రాన్స్ పోర్ట్ యూనియన్ నాయకులు దేవయ్య, కోటయ్య , గ్రామ పంచాయితీ యూనియన్ మాంద్ర శ్రీను ,పాపయ్య, ప్రతిష్ఠ యూనియన్ నాయకులు డివియం , యాదయ్య , శ్రీనివాసులు , గోవర్ధన్ , దేవేందర్ రెడ్డి , అంజయ్య , రాములు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం





**చౌటుప్పల్ ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** పి.ఎ.సి.ఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి మసీదు గూడెం ,నక్కలగూడెం, పెద్ద కొండూరు, ఏఎంసి చౌటుప్పల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య గార్లు కలిసి ప్రారంభించారు.సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యంలో తాలు, పెడ్డ, రాళ్లు,రంగు మారినధాన్యం లేకుండా శుభ్రపరచుకోవాలని తెలిపారు.రైతులు పంట నమోదు చేసుకొని వారు సంబంధిత గ్రామ ఏఈఓ లను సంప్రదించి తమ పంటను నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు.అలాగే ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ లింకు లేని వాళ్ళు ఆధార్ సెంటర్లో ఆధార్ కు ఫోన్ నెంబర్ లింకు చేసుకోవాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులు తమ పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్ ,ఆధార్ జిరాక్స్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ తీసుకురావాలని తెలిపారు.రైతులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సహకరించగలరని తెలిపారు.అనంతరం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ లో సివిల్ సప్లై నుంచి వచ్చిన నూతన తాలుపట్టే మిషన్ ను ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ,సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి, ఎమ్మార్వో హరికృష్ణ గార్లు కలిసి రైతుల సమక్షంలో ప్రారంభించారు.రేపు అనగా 18.04.2025 రోజున ఉదయం 8.00 గంటలకు గుండ్ల బావి,8:30 పంతంగి,9.00 అంకిరెడ్డిగూడెం,10.00 తాళ్ల సింగారం కొనుగోలు కేంద్రాలను డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించబడతాయని సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి గారు పత్రికా ప్రకటనలో తెలిపారు.కావున సకాలంలో ఆయా ప్రాంత కొనుగోలు కేంద్రాల పరిధిలో ఉన్న ప్రజాప్రతినిధులు రైతు సోదరులు పాల్గొనగలరు.ఈ యొక్క కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ,పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్,డైరెక్టర్స్ ధూర్కకృష్ణ ,గుండెబోయిన రూపమ్మమల్లయ్య, ఏఎంసి డైరెక్టర్స్ కాటేపల్లి నవీన్,పబ్బు శ్రీకాంత్ ,గజ్జెల కృష్ణమూర్తి,మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి ,మాజీ ఏఎంసి చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి,పబ్బు రాజు గౌడ్, గరకంటి నిరంజన్ గౌడ్,మాజీ సర్పంచ్ లు వాకిటి భూపాల్ రెడ్డి ,బద్దం పాండు రెడ్డి, సుర్వి మల్లేష్ పాశం, సంజయ్ ,గుండు మల్లయ్య అలమశిపేట్ కృష్ణా,మాజీ ఎంపీపీ బొంగు జంగయ్య,మాజీ ఎంపిటిసి కొండల్ రెడ్డి,జక్కడి జయేందర్ రెడ్డి, యాస బుచ్చిరెడ్డి, యాస అశోక్ రెడ్డి, బక్క శ్రీనాథ్, కొత్త పర్వతాలు , ఢిల్లీ మాధవరెడ్డి, బోయ దేవేందర్,సుర్వి నరసింహ, సుర్కంటి రాంరెడ్డి ,ముప్పిడి శ్రీనివాస్, వెలుగ రాజశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కే.భాస్కర్,సందగల్ల విజయ ,బాబా షరీఫ్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, షాదీ ఖానా చైర్మన్ కరీం రామాలయ చైర్మన్ బొబ్బిల్ల మురళి, బోదాల రమేష్ గౌడ్, దేరపల్లి గోవర్ధన్ రెడ్డి, సుర్కంటి శంకర్ రెడ్డి, ఢిల్లీ శంకర్ రెడ్డి, ఏఈఓ కృష్ణ, దాబెరా ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.






# సన్నబియ్యం లబ్ధిదారు ఇంట్లో భోజనం చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ఆత్మకూరు (ఎం),ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం), మండలం రాష్ట్ర ప్రభుత్వం రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. సన్నబియ్యం లబ్ధిదారుల ఇళ్లల్లో ప్రజాప్రతినిధులు భోజనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.ఈ క్రమంలో ఆత్మకూరు మండల కేంద్రంలో దళిత కుటుంబ ఐనా కూరేళ్ల అనీల్ ఇంటిలోని సన్నబియ్యం లబ్ధిదారుల ఇళ్లల్లో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భోజనం చేశారు.ఇంట్లో మహిళలను సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజలకు అందిస్తున్న సన్నబియ్యం ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు.

# త్రాగునీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి:ఎమ్మెల్యే

**మోత్కూరు, ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** త్రాగునీటి బోరు ద్వారా వచ్చే నీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కోరారు. గురువారం నాడు మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో ఆయన మంచి నీటి బోరును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో త్రాగునీటి కొరత లేకుండా ప్రజలకు మంచి నీటి అందించవల్సిన బాధ్యత అధికారులు ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, మాజీ ఎంపిటిసి అంతటి నర్సయ్య, మాజీ సర్పంచులు మరిపల్లి యాదయ్య, ముక్కాముల వీరయ్య, మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్, ముక్కర్ల మహేష్, కొంపల్లి గౌరయ్య తదితరులు పాల్గొన్నారు.



# నేడు బి ఆర్ఎస్ సన్నాహక సమావేశం

**భూదాన్ పోచంపల్లి,ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** ఈనెల 18న ఉదయం 10:30 గంటలకు పట్టణ కేంద్రంలోని జిబిఆర్ గార్డెన్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే పార్టీ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి గునిగంటి మల్లేష్ గౌడ్‌లు గురువారం విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి భువనగిరి నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి హాజరు కాను న్నారని, ఈ కార్యక్రమానికి జిల్లా, మండల మున్సిపాలిటీకి చెందిన నాయకులు కార్యకర్తలు అందరూ సమావేశానికి హాజరు కావాలని కోరారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 17/04/2025, గురువారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 13,20,094/-**

**శ్రీ స్వామి వారికి 888 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 44,400/- |
| ప్రధాన బుకింగ్ | - | 87,850/- |
| కైంకర్యములు | - | 200/- |
| సుప్రభాతం. | - | 5,200/- |
| బ్రేక్ దర్శనం. | - | 89,400/- |
| వ్రతాలు | - | 67,200/- |
| వాహన పూజలు | - | 5,900/- |
| VIP దర్శనం | - | 1,05,000/- |
| ప్రచారశాఖ | - | 13,360/- |
| పాతగుట్ట | - | 17,370/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,83,000/- |
| యాదఋషి నిలయం | - | 40,108/- |
| సువర్ణ పుష్పార్చన | - | 36,032/- |
| శివాలయం | - | 5,300/- |
| శాశ్వత పూజలు. | - | 30,000/- |
| పుష్కరిణి | - | 450/- |
| ప్రసాదవిక్రయం | - | 5,29,850/- |
| లాకర్స్ | - | 380/- |
| అన్నదానం | - | 16,968/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 20,000/- |
| ఇతరములు | - | 22,126/- |






# భారత రాజ్యాంగాన్ని మార్చే భా.జ.పా కుట్రల్ని ప్రజలు తిప్పి కొట్టాలి : ఎమ్మెల్యే సామేల్

**మోత్కూరు, ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** భారత రాజ్యాంగాన్ని బా. జ.పా.మార్చే కుట్ర చేస్తుందని... ఆ కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పిలుపునిచ్చారు.గురువారం నాడు మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంచిధాన్ రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారత రాజ్యాంగంపై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎన్నో ఒడిదుడుకుల మధ్య రాజ్యాంగాన్ని రూపొందిస్తే భా.జ.పా నాయకులు మానవ స్వేచ్ఛ హక్కులను కాలరాస్తు రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. పేద ప్రజల కోసం రాజ్యాంగాన్ని రూపొందిస్తే అగ్రవర్ణాల మేలుగా చేసే విధంగా బా.జ.పా వ్యవహారిస్తుందని మండిపడ్డారు రాజ్యాంగాన్ని కాపాడుకున్న దిశగా ప్రజలు చైతన్యవంతులుగా అప్రమతంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని జై బాపు, జై భీమ్, జై సంచిదాన్ మండల కో..ఆర్డినేటర్ సుంకిశాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు గుర్రం లక్ష్మీనర్సింహ్మ రెడ్డి , సింగల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు , వ్యవసాయం మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ




బాలరాజు మాజీ ఎంపిటిసి అంతటి నర్సయ్య , మాజీ సర్పంచులు మద్రిపల్లి యాదయ్య, ముక్కముల వీరయ్య, మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్, పేలపూడి సత్యనారాయణ, కొంపల్లి గోరయ్య, జిట్ట లక్ష్మయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం దేశానికే ఆదర్శం

**-ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో నిర్వహిస్తున్న భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ భూభారతి చట్టం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని, పేదలకు అండగా ఉండేందుకు ఈ చట్టాన్ని తీసుకొచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణా రెడ్డి, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,తహశీల్దార్ లావణ్య, ఎంపీడీఓ రాములు నాయక్,జిల్లా అధికారులు, మండల అధికారులు, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,ప్యాక్స్ చేర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి,మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం, మాజీ జడ్పీటీసీ సభ్యులు కొడిత్యాల నరేందర్ గుప్తా,సీనియర్ నాయకులు యెంల్లెల సంజీవ రెడ్డి, ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య, మాజీ సర్పంచ్లు జన్నాయి కోడె నగేష్ మాజీ ఎంపీటీసీ సభ్యులు కట్టెకొల



హన్మంత్,ఆనంతరెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,నాగం లక్ష్మారెడ్డి,నవ్య భాస్కర్, సిద్ధులు, మల్లేష్,వెంకటేశ్వర్లు, అనీల్, రాజు,నరేష్, యాదగిరి,మహేష్,మాజీ ప్రజా ప్రతినిధులు. కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఆత్మకూరు (ఎం) కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

**నేషనల్ హెరాల్డ్ విషయంలో కేంద్రం కక్ష**

**ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఛార్జిషీట్లో చేర్చిందని కాంగ్రెస్ నేతలు ఆరోపణ**

**భువనగిరి-మోత్కూరు ప్రధాన రహదారిపై ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బైఠాయించి నిరసన వ్యక్తం**

**ఆత్మకూరు (ఎం),ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల నేషనల్ హెరాల్డ్ విషయంలో కేంద్రం కక్షపూరితంగా ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఛార్జిషీట్లో చేర్చిందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు.

ఒదుకు నిరసనగా ఆత్మకూరు మెయిన్ సెంటర్ వద్ద భువనగిరి-మోత్కూరు ప్రధాన రహదారిపై ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,ప్యాక్స్ చేర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి,మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం, మాజీ జడ్పీటీసీ సభ్యులు కొడిత్యాల నరేందర్ గుప్తా,సీనియర్ నాయకులు యెంల్లెల సంజీవ రెడ్డి, ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య, మాజీ సర్పంచ్లు జన్నాయి

కోడె నగేష్ మాజీ ఎంపీటీసీ సభ్యులు కట్టెకొల హన్మంత్, ఆనంతరెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,నాగం లక్ష్మారెడ్డి,నవ్య భాస్కర్, సిద్ధులు, మల్లేష్, వెంకటేశ్వర్లు,అనీల్, రాజు,నరేష్, యాదగిరి, మహేష్, మాజీ ప్రజా ప్రతినిధులు. కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రులలో అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలి

**మోత్కూరు, ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** ఆస్పత్రులలో ఫ్లోర్ లను ఫైర్ కంపార్టుమెంట్గా విభజించి ,అగ్ని ప్రమాదాలు వ్యాపించకుండా జాగ్రత్తలు పాటించాలని అగ్నిమాపక కేంద్రం ఎస్సై ఆర్. భీముడు నాయక్ సూచించారు. ఈనెల 14 నుంచి 20 వరకు జరిగే అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా గురువారం నాడు మోత్కూరు పట్టణ కేంద్రంలో ఆగస్త్య ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక కేంద్రం అధికారులు ఆసుపత్రి సిబ్బంది ,ప్రజలకు ఫైర్ సిబ్బంది లో ఉన్న పరికరాలను చూపిస్తూ ప్రమాద నివారణపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆసుపత్రిలలో వాడే గ్యాసెస్ ని నిల్వ చేయడంలో జాగ్రత్త పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారులు దాసరి అర్వపల్లి, బద్దం అమరేందర్ రెడ్డి, జి వెంకటేశ్వర్లు, బి రవీందర్ నాయక్, ఎం.డి. సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.





# ఉపాధ్యాయవృత్తిలో శ్రీరంగం నర్సయ్య సేవలు అభినందనీయం..

**టీ.ఎ.ఎస్. యు.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు**

**మోత్కూరు,ఏప్రిల్ 17 (వార్త వేదిక సూర్య):** ఉపాధ్యాయ వృత్తిలో గత 30 ఏళ్లుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వివిధ పాఠశాలలో విద్య బోధన చేసి అనేక మంది విద్యార్థులను తీర్చి దిద్దిన ఆదర్శ ఉపాధ్యాయులు శ్రీరంగం నర్సయ్య సేవలు అభినందనీయమని టీ.ఎస్.యు.టిఎ.ఫ్. జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు అన్నారు. గురు వారం నాడు గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామంలో యు.పి. ఎస్ .పాఠశాలలో జరిగిన శ్రీరంగం నర్సయ్య ఉద్యోగవీరమణ ఆత్మీయ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నిబద్ధత నిజాయితీ క్రమశిక్షణగా ఉంటూ నర్సయ్య ఎక్కడ పని చేసిన సమయపాలన పాటించి అధికారుల నుంచి మన్ననలు పొందిన వ్యక్తులలో నర్సయ్య ఒకరని చెప్పారు. పదవీరమణ తర్వాత వారి శేష జీవితం గడుపుతూ సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యు.టీ.ఎఫ్ జిల్లా నాయకులు అక్కనపల్లి వెంకటాచారి, మోత్కూరు మండల అధ్యక్షులు దర్శనం వెంకన్న, ధోర్నం వెంకన్న, గుండాల యు.టి.ఎఫ్ బాధ్యులు.యాదగిరి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# పోషణ పక్వాడ కార్యక్రమం

**రామన్నపేట,ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలో సెక్టర్లో సెక్టార్ యొక్క పోషణ పక్వాడ కార్యక్రమం అనేటువంటిది రామన్నపేట అంగన్వాడి సెంటర్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ సి డి పి ఓ సమీరా బేగం, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ కచ్చితంగా ప్రతి ఒక్కరు కూడా గర్భిణీ స్త్రీ నాలుగు ఏ ఎం సి చెకప్ లు కచ్చితంగా చేయించుకోవాలని ఐరన్ కాల్షియం టాబ్లెట్లు కచ్చితంగా ఉపయోగించాలని సూచించడం జరిగింది.పోసిన పక్వాడా కార్యక్రమంలో అంగన్వాడి ప్రేమలత మాట్లాడుతూ ఐరన్ కంటెంట్ ఉన్నటువంటి ఆహారం తీసుకోవాలని సూచించారు. ప్రతి బిడ్డ యొక్క వెయ్యి రోజులు ప్రతి బిడ్డ యొక్క ఆరోగ్యానికి అభివృద్ధికి పునాది లాగా వర్తిస్తుంది అని సూచించడం జరిగింది ప్రతి బిడ్డకి ఆరు నెలలు దాటగానే అన్నప్రాసన అనేటువంటి కార్యక్రమం



నిర్వహించాలని కచ్చితంగా బాలామృతం తినిపించాలని సూచించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్యంగా బాలామృతం యొక్క ఉపయోగం వివరించడం అనేటువంటిదే జరిగింది ఈ కార్యక్రమంలో లేడి దళిత అంగన్వాడీ టీచర్ ప్రవీణ సువర్ణ పుష్పలత లలిత కవిత రేణుక పాల్గొన్నారు.

# ప్రార్థించే పెదాల కన్న సహాయం చేసే చేతులు మిన్న

- **మేమున్నాం అని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బాల్యమిత్రులు**
- **బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎస్ ఎస్ సి గ్రూప్ సభ్యులు**

**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో ఇటీవలే మరణించిన చేగురి పాండు కుటుంబానికి ఎస్ ఎస్ సి 2006 2007 నుండి బాల్యమిత్రులు కలిసి తన కుమారుని పేరుమీద 46వేల100 ఆర్థిక సహాయం అందజేశారు ఆకస్మిక గుండెపోటుతో చనిపోయిన కారణంగా వారి కుటుంబాన్ని పరామ ర్శించి ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది అనంతరం వారి



కుటుంబంతో మాట్లాడుతూ ఎల్లవేళలాఅందుబాటులో ఉంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు తదితరులు పాల్గొని మనోధైర్యాన్ని కల్పించారు.

# అంగన్వాడీలో పిల్లలకు పోషణ ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**మోత్కూరు, ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** బాల్య దశలో పిల్లలకు సరైన ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సి.డి.పి.ఓ జోష్ణ అన్నారు. బుధవారం మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులకు పోషకాహారంపై వివరిస్తూ తక్కువ బరువు ఉన్న పిల్లలకు ఎలా ఆహారం అందించాలని ప్రాక్టికల్ గా.చూపించినట్లు తెలిపారు. అంగన్వాడి స్తాయి నుంచే పిల్లలకు సరైన



ఆహారం అందించినప్పుడే వారికి ఆరోగ్య భవిష్యత్ ఉంటుందన్నారు. తల్లులు సులభంగా లభించే దినుసులతో రుచికరమైన, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తయారుచేసి, పిల్లలకి ఇవ్వాలని అంగన్వాడి టీచర్ కు.సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి, ఏ.ఎన్.ఎం లు, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వడ్లు మార్కెట్కు తీసుకురావాలి

**మార్కెట్ కమిటీ డైరెక్టర్ దిండిగల సత్తయ్య**

**రామన్నపేట,ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** రైతులు మార్కెట్కు నాణ్యతతో కూడిన వడ్లు తీసుకురావాలని వలిగొండ రామన్నపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ దిండిగల సత్తయ్య పేర్కొన్నారు. గురు వారం నాడు మండలంలోని బాచుప్పల గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, సింగిల్ విండో చైర్మన్



నంద్యాల బిక్షం రెడ్డి ఆదేశానుసారం వడ్ల కొనుగోలు కేంద్రాన్నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టిందని వివరించారు. రైతులు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకంటి రాములు, జినుకల నారాయణ, బాచుప్పల మాధవి, దోమల నరసింహ, ముక్కామల స్వామి, ఆవుల మల్లయ్య, బాచుప్పల లక్ష్మమ్మ, బొబ్బల నాగేష్, జంగిలి యాదయ్య, సందెన బోయిన మైసయ్య తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై కృష్ణయ్య

**ఆత్మకూరు(ఎం),ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు స్థానిక ఎస్సై కృష్ణయ్య అన్నారు మండల కేంద్రంలో సైబర్ నేరాలు మూడనమ్మకాలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై కృష్ణయ్య మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు




సహకరించాలని చెప్పారు సైబర్ నేరాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని యువత గంజాయి, డ్రగ్స్, మాదక ద్రావ్యాలకు దూరంగా ఉండాలని సోషల్ మీడియా ప్రభావం చదువులకు అడ్డంకిగా మారిందని వీటికి దూరంగా ఉండాలని బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు నేరమని తల్లిదండ్రులు బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా నేరమని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ ధరించాలని కారు నడిపేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టిక ఆహారంతోనే ఆరోగ్యం

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** ఆకుకూరలు, పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్లే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ అన్నారు. పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణ కేంద్రంలోని




అంగన్వాడి 1 కేంద్రంలో గర్భిణీలు తల్లులకు అవగాహన కల్పించారు . నాలుగు సంవత్సరాల లోపు పిల్లలకు అసైన్మెంట్ కార్డును అంద చేశారు. బడి ఈడు పిల్లలందరూ బడిలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఇంజ మూరి జంగమ్మ , పిల్లల తల్లులు గర్భిణీలు, తదితరులు పాల్గొన్నారు .






## నేషనల్ హెరాల్డ్ కేసు చార్జీషీటులో సోనియా, రాహుల్ పేర్లను చేర్చడంపై నిరసన

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):**
అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, మాజీమంత్రి , సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి , ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్,డీసీసీ అధ్యక్షుడు, వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ ఎదుట సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కక్షసాధింపుతోనే కాంగ్రెస్ అగ్రనేతలపై కేసులు నమోదు చేశారని,అక్రమ కేసులతో గాంధీల కుటుంబాన్ని లొంగదీసుకోవాలని ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో సూర్యపేట నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ఈనెల 20 నుండి ఉచిత ఆంగ్ల శిక్షణ శిబిరం

**కళ్యాణకళ్యాణదుర్గర్ 17(వార్తా వేదిక సూర్య):**
కళ్యాణదుర్గం ఇంగ్లీష్ లిటరరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 22 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత ఆంగ్లభావ వ్యక్తీకరణ నైపుణ్యాల శిక్షణ శిబిరము ఈ సంవత్సరం కళ్యాణదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణమునందు 20-04-2025 వ తేదీ నుండి ఒక నెల రోజుల పాటు రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అనగా రోజు నాలుగు గంటల పాటు తరగతులు నిర్వహించబడును. నైన్త్ క్లాస్ ఆ పైన తరగతులు చదువుతున్న విద్యార్థులకు మాత్రమే ప్రవేశం. ఏ విధమైన ఫీజు చెల్లించవలసిన అవసరం లేదు. రెండు లాంగ్ సైజ్ నోట్ బుక్స్, నీళ్ల బాటిల్తో రావలెను. క్రమం తప్పక మొత్తం తరగతులకు హాజరై ఇచ్చిన వర్క్, ఎక్సర్సైజులు పూర్తి చేసిన విద్యార్థు లకు శిక్షణ ధృవీకరణ సర్టిఫికెట్ ఇవ్వబడును. మరిన్ని వివరములకు 9849086826,6281883733,9441950872,9985656726 సంప్రదించ వచ్చును.

## బీఎస్ఎన్ఎల్ సలహా సంఘం సమావేశానికి
# ఎంపీ వద్దిరాజు హాజరు

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):**
బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) నల్లగొండ బిజినెస్ ఏరియా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఎంపీ రవిచంద్ర నల్లగొండ పానగల్ రోడ్డులో ఉన్న బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం జరిగిన టెలికాం సలహా సంఘం సమావేశానికి హాజరై సంస్థ పురోభివృద్ధికి పలు సూచనలు చేశారు,సలహాలిచ్చారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,




బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు విశేష సేవలందిస్తున్నదన్నారు. అయితే,ఈ రంగంలో ఎప్పటికప్పుడు చోటు చేసుకుంటున్న మార్పులను నిశితంగా గమనిస్తూ,పరిశోధనలకు ప్రాధాన్యతనిస్తూ పోటీ ప్రపంచాన్ని తట్టుకుని ముమ్మందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మారుమూల ఏజెన్సీ,కొండ ప్రాంతాలకు వారికి కూడా సేవలను విస్తరించాల్సి ఉందని, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనివ్వాలని ఎంపీ రవిచంద్ర సూచించారు. వినియోగదారులకు సత్వరమే ఎటువంటి అంతరాయం లేని మెరుగైన సేవలందించేందుకు అధికారులు,ఉద్యోగులు,క్షేత్ర స్థాయి సిబ్బంది మరింత కృషి చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు సలహానిచ్చారు.ఈ సమావేశానికి హాజరయ్యేందుకు విచ్చేసిన ఎంపీ రవిచంద్రకు బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పాశ్యం వెంకటేశ్వర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్ గురువయ్య, అధికారులు రవి ప్రసాద్, మురళీ కుమార్ తదితరులు పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక స్వాగతం పలికారు.ఈ సమావేశం అనంతరం అధికారులు ఎంపీ వద్దిరాజుకు మొక్కను అందజేసి శాలువాతో సత్కరించారు,జ్ఞాపికను బహుకరించారు.

## ఆత్మకూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 17 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.ఆత్మకూరు పట్టణంలోని ఇందిరా నగర్ లో ఎస్సి కమ్యూనిటి హాల్,మండలంలోని కొరటికల్ గ్రామంలో సీసీ రోడ్డు పనులకు,పల్లె పహాడ్ గ్రామంలో కమ్యూనిటీహాల్కు శంకుస్థాపన చేసి,సిసిరోడ్డులను ప్రారంభించారు.



# రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టం

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):**
రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

గురువారం ఆమె నల్గొండ జిల్లా, దేవరకొండ రెవిన్యూ డివిజన్ పరిధిలోని చింతపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు హాజరయ్యారు.

రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందన్నారు.భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ -సేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని, ఒకవేళ పరిష్కరించలేకపోతే చాలాన్ ద్వారా చెల్లించిన మొత్తాన్ని తిరిగి చెల్లించడం జరుగుతుందని వెల్లడించారు.ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని , భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ఆమె వివరిస్తూ భూభారతీ చట్టంలో మ్యుటేషన్లు ఆటోమేటిక్ గా అవుతాయని ,30 రోజుల్లో మ్యుటేషన్ కాకపోతే 31వ రోజు ఆటోమెటిగ్గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదా బైనామా కు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఆర్డీఓ కార్యాలయాల్లో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇక్కడ ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ తెలిపారు.భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు.

సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ భూ వివాదాలు లేని




నియోజకవర్గంగా దేవరకొండ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దేందుకు భూ భారతి చట్టం ఉపయోగపడుతుందన్నారు. తమ ప్రభుత్వం 100 సంవత్సరాలు చెప్పుకునేలా ఒక గొప్ప చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. రైతులకు మేలు జరిగేలా ,భూ వివాదాలు లేని చట్టంగా ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆకాశము లేదని, ధరణి వల్ల అనేక సమస్యలు వచ్చాయని అన్నారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని నాలుగు జిల్లాలలోని నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్టుగా దీన్ని ప్రవేశపెట్టిన తర్వాత చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, జూన్ 2 నుండి భూభారతి పోర్టల్ అమల్లోకి వస్తుందన్నారు .అంతేకాక ప్రభుత్వం గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన గ్రామ పరిపాలన రెవెన్యూ వ్యవస్థను తిరిగి బలోపేతం చేసే విధంగా పదివేల మంది గ్రామ పాలనా అధికారులను నియమించనున్నామని, దీని ద్వారా రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేయడం జరుగుతుందని చెప్పారు .

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన, సన్న బియ్యం పంపిణీ,వంటి ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని వీటన్నిటిని వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు .గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని ,గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థ లేదని ,ఇప్పుడు మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ ఉంటుం దని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చు అని తెలిపారు.

దేవరకొండ ఆడిషనల్ ఎస్పీ మౌనిక, దేవరకొండ డిఓ రమణారెడ్డి, తహసిల్దార్ రామకాంత్ శర్మలు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అలివేలు, మాజీ శాసనసభ్యులు యాదగిరి రావు తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళ మల్లీశ్వరి హత్యకు కారకులైనటువంటి వారిని కఠినంగా శిక్షించాలి

**మల్లేశ్వరి కుటుంబాన్ని తక్షణమే స్థానిక ఎమ్మెల్యే ఎంపీ పరామర్శించాలి.**

**- కెవిపిఎస్ / ఎం ఆర్ పి ఎస్.**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):**
నిడమనూరు మండలం బొక్క మంతల పహాడ్ గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం హైదరాబాదులో ఆత్మ హత్య చేసుకున్నటువంటి ధర్మారపు మల్లీశ్వరి కుటుంబాన్ని కెవిపిఎస్ / ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మల్లీశ్వరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పిచి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని చెప్పడం జరిగింది. అనంతరం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆడేపు నాగర్జున మాదిగ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి కుక్కల జానారెడ్డి అనే వ్యక్తి ధర్మారపు మల్లీశ్వరి అనే దళిత మహిళను ప్రేమిస్తున్నానని చెప్పి పెళ్లి చేసుకుంటానని చెప్పి శారీరకంగా వాడుకుని నిన్ను పెళ్లి చేసుకోవాలంటే నువ్వు ఒక దళిత మహిళవు కాబట్టి మా ఇంట్లో వారు నిన్ను పెళ్లి చేసుకోవద్దని ఒత్తిడి చేయడంతో కుక్కల జానారెడ్డి గత మూడు నెలల క్రితం వేరే అమ్మాయితో వివాహం జరిగిందని తెలుసుకున్న దళిత మహిళ మల్లీశ్వరి గ్రామ పెద్దలకు విషయం చెప్పడంతో ఆ పెద్దమనుషులు నువ్వు ఒక కులం తక్కువ దానివి అని అతడు ఇంతకుముందే వేరే అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడని ఇక నువ్వు జానారెడ్డిని



వదిలివేయాలని ఫోన్లు చేసి బెదిరించడంతో ఎటు దిక్కుతోచని పరిస్థితులలో ఆత్మహత్య చేసుకున్నది. ఈ ఆత్మహత్యకు కారకులైనటువంటి మల్లీశ్వరి సూసైడ్ నోట్లో సూచించినటువంటి పేర్లను, ఫోన్లు చేసి ఆత్మహత్యకు ప్రేరేపితమైనటువంటి కారకులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు మరియు మర్డర్ కేసులను తక్షణమే నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్యకు ప్రేరేపితమైన టువంటి కారకులను సరూర్ నగర్ ఎసిపి , సిఐ వారిని అరెస్టు చేయకుండా పోలీసులు సైతం నిర్లక్ష్యం వహిస్తూ కేసును నీరుగార్చే కుట్ర చేస్తున్నారని దళిత మహిళ మల్లీశ్వరి కి న్యాయం జరగకుంటే ఎస్సీ ఎస్టీ కమిషన్ ను, మానవ హక్కుల కమిషన్ ను , లోకాయుక్త కమిషన్ ను , మహిళా కమిషన్ ను , రాష్ట్ర డిజిపిని కలుస్తామని హెచ్చరించారు. మల్లీశ్వరి కుటుంబానికి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా మూడు ఎకరాల భూమి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం , ఇంటి స్థలం మరియు ఇంటిని నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆ కుటుంబాన్ని జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ , మరియు అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చాలని డిమాండ్ చేశారు. మల్లీశ్వరి కుటుంబానికి న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని దళిత సామాజిక సంఘాలు , ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు తప్పవని హెచ్చరించారు. లిఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు కలకొండ వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు, బొజ్జ పుల్లయ్య మాదిగ, కోమళ్ళ గురువయ్య , అవిరేండ్ల సైదులు , మడుపు వెంకటేశ్వర్లు , కొయ్యల ఆర్య, మేకల శంకర్, కొండేటి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కులవివక్షతకు బలైన మల్లేశ్వరి...

**మల్లేశ్వరి మృతికి కారణమైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి**

**దామరచర్ల భహుజన సంఘాల నాయకులు డిమాండ్.**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):**
కులవివక్షకు బలైన మల్లేశ్వరి మరణానికి కారణమైన జాన్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని బహుజన సంఘాల నాయకులు పోలేపల్లి ఉదయ్ కుమార్, సందాల శంబయ్య డిమాండ్ చేశారు. గురువారం గత కొన్ని రోజుల క్రితం కుల వివక్షత కారణంగా బలైన మల్లేశ్వరి మృతిని ఉద్దేశించి గురువారం దామరచర్ల కేంద్రంలో బహుజన సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ సంఘాల నాయకులు పోలేపల్లి ఉదయ్ కుమార్ సందాల శంబయ్యా కొమ్ము దాసు మాట్లాడుతూ నిడమానూరు మండలం బొక్క మంతలపాడు గ్రామం ఎస్సీ మాదిగ కులానికి చెందిన మల్లేశ్వరి తో గత కొన్ని సంవత్సరాలుగా జాన్ రెడ్డి అనే వ్యక్తి తో సహజీవనం కొనసాగించిందన్నారు. మల్లేశ్వరిని పెళ్లి చేసుకుంటానని నమ్మించన జాన్ రెడ్డి మోసం చేసి మరో మహిళను పెళ్లి చేసుకోవడంతో మనస్థాపానికి గురైన మల్లేశ్వరి ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది అన్నారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు బంధువులు శవంతో అదే గ్రామంలో జాన్ రెడ్డి ఇంటి వద్ద భారీగా మోహరించి ధర్నా చేశారని తెలిపారు. ఈ ఘటనతో పోలీసు వారు కేసులు బెదిరింపులకు గురిచేయడం తల్లిదండ్రులను రాజీ కమ్మని ఒత్తిళు చేయడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. ఇప్పటికి నిందితులు 'పరారీలో' నే ఉన్నారని, అరెస్ట్ కాలేదని ఎఫ్ ఐ ఆర్ లో జాన్ రెడ్డి అతనికి సహకరించిన బంధువుల పేర్లు చేర్చాలని ఎస్సీ ఎస్టీ



అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని తెలిపారు. ఫాస్ట్రాక్ కోర్ట్ ద్వరా విచారణ జరిపి నిందితులకు కఠినంగా శిక్షంచాలని బహుజన సంఘాల పక్షాన డిమాండ్ చేశారు. లేదంటే మల్లేశ్వర కి న్యాయం జరిగే వరకూ హైవే రోడ్లపై బైఠాయించి భారీ ఎత్తున రాస్తారోకో ధర్నా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు ఆకారం గోపాల్, పోకల రవికుమార్ కొత్తపల్లి శ్రీను వట్టేపు మధు సోమయ్య మహంకాళి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం రైతులకు చుట్టం...

**- ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 17 (వార్తా వేదిక సూర్య):**
ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ,జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి ,ఆర్డీవో కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆ తర్వాత భూ భారతి పోర్టల్ కి సంబంధించిన పోస్టర్ ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. భూ భారతి చట్టం రైతుల చట్టం,భూ వివాదల శాశ్వత పరిష్కారానికి తెచ్చిందే భూ భారతి చట్టం అన్నారు.ప్రతి వ్యక్తికి ఆధార్ లాగా ప్రతి భూమికి భూదార్ అని చెప్పారు.భూమి రికార్డులను మోసపూరితంగా మార్చి ప్రభుత్వ,భూధాన్,అసైన్డ్,దేవాదాయ భూములను ఎవరైనా పట్టా



చేసుకుంటే వాటిని రద్దు చేసేలా సి సి ఎల్ ఎ కి అధికారాలు ఉంటాయన్నారు. కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ తెచ్చమని,ఎవరి భూమి అయిన వేరే వాళ్ళకు తప్పుగా నమ్ముదైతే ఎమ్మార్వో, ఆర్డీవో,



జేసీ,కలెక్టర్కు అప్పీలు చేసుకొని పరిష్కరించుకోవచ్చాన్నారు.ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించడంతో రైతులకు అన్ని సేవలు గ్రామంలోనే అందుతాయన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసి రైతులకు,ప్రజలకు అన్ని సేవలు అందించేలా ఉపయోగపడుతుందన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం వద్దు...

**పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక.**

**ప్రతివారం నిర్మాణ పురోగతి పై నివేదిక అందించాలి**

**ఎమ్మెల్యే మందుల సామెల్.**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17 .(వార్త వేదిక సూర్య):**
తుంగతుర్తి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే మందుల సామెల్ అధికారులను ఆదేశించారు. ఆదర్శ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణ పనుల పురోగతితో పాటు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై గురువారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంపీడీవోలతో పాటు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులైన వారినే లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని, పూర్తి పారదర్శకంగా ఉండాలని చెప్పారు. పైలెట్ ప్రాజెక్టు గ్రామాలతో పాటు ఇతర గ్రామాల్లో ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించి త్వరగా నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని ఎంపీడీవోలను ఆదేశించారు. గ్రామస్థాయిలో అధికారులు ఇందిర మ్మ ఇళ్ల కమిటీ సభ్యులతో సమన్వయంతో పనిచేయాలన్నారు.ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో గ్రామ కార్యదర్శుల సమన్వయంతో స్థలాలను గుర్తించి బేస్ మెంట్ నిర్మాణం నిర్ధారించాలని ఆదేశించారు. ప్రతీ వారం నిర్మాణ పురోగతిపై నివేదికను సమర్పించాలన్నారు. అలాగే రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణపై సమీక్ష నిర్వహించారు.సమావేశంలో ఆర్డీవో



మాధవ్, వివిధ మండలాలు ఎంపీడీవోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## న్యాయవాది కిషోర్‌పై దాడిని ఖండిస్తూ కోర్టు ముందు నిరసన

**చౌటుప్పల్, ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** సూర్యాపేట కోర్టు న్యాయవాది ఎం కిషోర్‌పై ప్రైవేటు వ్యక్తుల దాడి చేయడాన్ని ఖండిస్తూ చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం కోర్టు ముందు నిరసన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకటాచలపతి మాట్లాడుతూ రోజురోజుకీ న్యాయావాదుల మీద దాడులు పెరిగిపోతున్నాయని, వెంటనే న్యాయవాదుల సంరక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని, దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రభుత్వాలు వెంటనే స్పందించి న్యాయవాదుల మీద దాడులు జరగకుండా చూడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాపోలు వేణు, కోశాధికారి జల్లా రమేష్, లైబ్రరీ సెక్రెటరీ జక్కర్తి శేఖర్, లేడీ రిప్రజెంటేటివ్ జ్యోతి, కార్యవర్గ సభ్యులు ఖయ్యూం పాషా, న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్, ఊడుగు శ్రీనివాస్ గౌడ్, తాడూరి పరమేష్, శ్రీశైలం, కానుగుల వెంకటయ్య, గర్దాస్ రాఘవేంద్ర ,భరత్ చంద్ర, మేడి సత్యనారాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పండ్లు, స్టేషనరీ పంపిణీ

**చౌటుప్పల్, ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండల పరిధిలోని మసీదుగూడెం ప్రాథమిక పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తీగల మంజుల- భూపాల్ రెడ్డి దంపతుల కుమార్తె సింధురెడ్డి జన్మదినాన్ని



పురస్కరించుకుని తిథి భోజనం పథకంలో భాగంగా విద్యార్థులకు పండ్లు, మిఠాయిలు, భోజనంతో పాటు స్టేషనరీ సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల విశ్వరూపారెడ్డి మాట్లాడుతూ తిథి భోజనంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు గ్రామస్తులు తమ పుట్టినరోజు, పెళ్లిరోజు తదితర శుభకార్యాల సందర్భంగా విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించుటతో పాటు పాఠశాల అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు అందించాలని, గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందజేస్తున్నందున, ప్రైవేటు పాఠశాలకు పిల్లలను పంపే తల్లిదండ్రులు తమ పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తీగల మంజుల- భూపాల్ రెడ్డి, సింధు, శ్రద్ధ, స్వాతి , దొంతర బోయిన నవనీత, బక్క స్వప్న, చెక్క నాగలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయురాలు బి సుమతి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

**చౌటుప్పల్, ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలంలోని మందోళ్ళగూడెం గ్రామపంచాయతీ తూర్పుగూడెం గ్రామానికి చెందిన కేతం ఎట్టయ్య అనారోగ్యానికి గురికావడంతో వైద్య సహాయం కోసం మునుగోడు



ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం సహాయ నిధి రూ. 56వేలు రూపాయలు చెక్కును జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ కార్యదర్శి నల్ల నరేందర్ రెడ్డి చేతుల మీదుగా గురువారం అనారోగ్యానికి గురైన కేతం ఎట్టయ్య కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చప్పిడి దామోదర్ రెడ్డి, నాయకులు బోరెం వెంకట్ రెడ్డి, బోరేం శేఖర్ రెడ్డి, వల్లూరు భోగయ్య తదితరులు పాల్గొన్నారు.




# కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మి గిట్టుబాటు ధర పొందాలి

**- చైర్మన్‌లు వెంకటయ్య, దామోదర్ రెడ్డిలు**

**చౌటుప్పల్, ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):**

రైతులు కష్టపడి పండించిన ధాన్యం ను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్మి గిట్టుబాటు ధర పొందాలని చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి లు తెలిపారు. సింగిల్ విండో ఆధ్వర్యంలో చౌటుప్పల్, మసీదు గూడెం ,నక్కలగూడెం, పెద్ద కొండూరు గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తమ ధాన్యంలో తాలు, పెడ్డ, రాళ్లు, రంగుమారిన ధాన్యం లేకుండా శుభ్రపరచుకోవాలని తెలిపారు. పంట నమోదు చేసుకొని రైతులు సంబంధిత గ్రామ ఏఈఓ లను సంప్రదించి తమ పంటను నమోదు చేసుకోవాలని, ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ లింకు లేని వాళ్ళు ఆధార్ సెంటర్లో ఆధార్ కు ఫోన్ నెంబర్ లింకు చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులు తమ పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ తీసుకురావాలన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సహకరించాలని దామోదర్ రెడ్డి కోరారు. అనంతరం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ లో సివిల్ సప్లై నుంచి వచ్చిన నూతన తాలుపట్టే మిషన్ ను వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి, తహసిల్దార్ హరికృష్ణ లు రైతుల సమక్షంలో ప్రారంభించారు. ఈనెల 18న ఉదయం గుండ్లబావి, పంతంగి, అంకిరెడ్డిగూడెం, తాళ్ల సింగారం గ్రామాలలో



ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని, ఆ గ్రామాల ప్రజాప్రతినిధులు రైతులు సకాలంలో హాజరుకావాలని సంఘం అధ్యక్షులు దామోదర్ రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు పెద్దిటి బుచ్చిరెడ్డి, బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్, గిర్కటి నిరంజన్ గౌడ్, పాశం సంజయ్ బాబు, గుండు మల్లయ్య, బత్తుల విప్లవ్, యాస అశోక్ రెడ్డి, కొత్త పర్వతాలు యాదవ్, ఢిల్లీ మాధవరెడ్డి, బోయ దేవేందర్, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, సందగళ్ళ విజయ సతీష్, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, బొబ్బిల్ల మురళి, మొగుదాల రమేష్ గౌడ్, దేరపల్లి గోవర్ధన్ రెడ్డి, సుర్కంటి శంకర్ రెడ్డి, సంఘం కార్యదర్శి వై రమేష్, ఏఈఓ కృష్ణ, దాబెరా తదితరులు పాల్గొన్నారు.

# హెల్పేజ్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కళ్ళజోళ్ళు పంపిణీ

**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):**

యాదాద్రి భువనగిరి జిల్లా.. చౌటుప్పల మండలం పీపల్ పహాడ్ గ్రామంలో Myriad USA & ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ హెల్పేజ్ ఇండియా ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష మరియు కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరిగింది .నిపుణులు చేత తయారు చేయించి 80 కళ్ళజోళ్ళు లబ్ధిదారులకు అందించటం జరిగినది. హెల్పేజ్ ఇండియా ప్రాజెక్టు ఆఫీసర్ తురక .షద్రక్ /Turaka.Shadrac (TS&AP) మాట్లాడుతూ హెల్పేజ్ ఇండియా ( జీవనోపాధి Livelihood project) వృద్ధుల సంఘాలకు కోసం పని పనిచేస్తుంది అని తెలియ జేసినారు. ఈ కార్యక్రమంలో వీరి ఆధ్వర్యంలో అన్నియు మిస్టర్ మిర్నాల్ శ్రీకాంత్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రోగ్రామ్స్, మిస్టర్ స్టాలిన్ సౌత్ ఇండియా హెల్త్ కోఆర్డినేటర్, యేతేంద్ర యాదవ్ గారు హెల్పేజ్ ఇండియా స్టేట్ ఎడ్ ఆంధ్ర ప్రదేశ్ %డ% తెలంగాణ వారి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. గ్రామ సమాఖ్య అధ్యక్షులు సిరికా మంగమ్మ గారు వాలంటీర్స్ నల్లంకి



మాధవి, కుడికాల సరిత, ఉదరి సంధ్య హెల్పర్స్ కురికాలు శ్రీను గారు ఎర్ర దానయ్య గీత గారు పాల్గొన్నారు. గ్రామంలోని వృద్ధులు వృద్ధులు డాక్టర్లకు, వైద్య సేవలు మరియు కళ్ళజోళ్ళు వన్నీ



అందజేసినందుకు. Myriad USA & ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ హెల్పేజ్ ఇండియాకి కృతజ్ఞతలు తెలియజేసినారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు దేశం మొత్తం ఏకం కావాలి

**తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనవత్ శంకర్ నాయక్**

**తుర్కపల్లి, ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):**

ఈరోజు తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనవత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో దత్తయపల్లి,వెలుపల్లి మరియు వెంకటాపూర్ గ్రామాల్లో గల్లి గల్లి తిరుగుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు దేశం మొత్తం ఏకం కావాలని రాజ్యాంగాన్ని కాపాడుకుందాంమని, అహింసా, శాంతి సిద్ధాంతాలను అలవర్చిన మహాత్మా గాంధీని స్మరించుకుందాం రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందాం అంటూ గత కొన్ని రోజులుగా స్వతంత్ర సమరయోధులు జాతిపిత మహాత్మా గాంధీ, అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, వారి పట్ల నిండు పార్లమెంట్ సాక్షిగా చులకన చేసి మాట్లాడిన



విషయాలను తెలంగాణ ప్రజానీకానికి తెలపడానికి పాదయాత్ర చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చేతన్య మహేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడా భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్,ధనవత్ మోహన్ బాబు, మార్కెట్ కమిటి డైరెక్టర్ పట్టు నాయక్,జిల్లా నాయకులు పంగాల బాలకృష్ణ,బీసీ సెల్ జిల్లా కోర్డినేటర్ దేవరుపల ఐలయ్య, మండల ఉప అధ్యషులు రాజారామ్ నాయక్, మండల నాయకులు ఎరులక



వెంకటేష్,బీసీ సెల్ చైర్మన్ రామగోని వెంకటేష్ గౌడ్,ఎస్సీ సెల్ చైర్మన్ రఘు,గ్రామ శాఖ మల్లేష్,రాజాలు గౌడ్,శ్రీను,కనకరాజు,యూత్ అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యక్షుడు శ్రీశైలం,నాయకులు దుప్పింగ్, రాజయ్య,మనే మహేష్, నరేందర్, అచ్చయ్య, లింగాల ఫౌండేషన్ చైర్మన్, చంద్రయ్య, నరేష్, నవీన్, మహష్, చంద్రహస్, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో జరుగు యువచైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

**యండి. సలీం, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం**

**భువనగిరి, ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):**

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న యువచైతన్య సైకిల్ యాత్ర పోస్టర్ ను స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద డివైఎఫ్ఐ భువనగిరి పట్టణ కమిటి ఆద్వర్యంలో ఆవిష్కరించారు, ఈ సందర్భంగ ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, సైకిల్ యాత్ర కోఆర్టినేటర్ యండి.




సలీం మాట్లాడుతు డ్రగ్స్, గంజాయి, ఆన్లైన్ బెట్టింగ్ పారదోలాలని, ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ, యువతను చైతన్యం చేస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికల హామిలను అమలు చేయాలని ప్రశ్నిస్తూ, జిల్లా వ్యాప్తంగ సైకిల్ యాత్ర నిర్వహించడం జరుగుతుంది.

ఈ సైకిల్ యాత్ర ఏప్రిల్ 14 వ తారీఖు నాడు నారయణపురం మండలం పుట్టపాక గ్రామంలో ప్రారంభమయి ప్రతి గ్రామాన్ని తిరుగుతు 18 వ తారీఖు నాడు భువనగిరి జిల్లా కేంద్రానికి రావడం జరుగుతుంది. ఈ సందర్భంగ ప్రిన్స్ కార్నర్ వద్ద జరుగు సభ నిర్వహించడం జరుగుతుంది.

ఈ సభకు DYFI రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ హాజరవుతున్నారని అన్నారు. వామపక్షవాదులు, ప్రజాసంఘాల నాయకులు అందరు హాజరై యాత్రకు తమ మద్దతు తెలియజేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ జిల్లా నాయకులు షేక్ రియాజ్, సాయికుమార్, యండి. సోహేల్, యండి. సాజిద్, నేహాల్ తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# కొప్పుల ఉజ్వలకు డాక్టరేట్



**రామన్నపేట,ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** రామన్నపేట పట్టణానికి చెందిన కొప్పుల ఉజ్వల ఇంగ్లీషులో ఇంగ్లీష్ లిటరేచర్ లో పరిశోధన అంశము "ఎక్స్‌ప్లోరింగ్ లింగ్విస్టిక్ ఇంటెలిజెన్స్ మరియు అకడమిక్ ఎక్సలెన్సీ ఆఫ్ ఇంగ్లీష్ యాజ్ సెకండ్ లాంగ్వేజ్ అట్ ది అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్" అనే అంశంపై డాక్టర్ మెలిస్సా హెలెన్ అసోసియేట్. ప్రొఫెసర్ మార్గదర్శకంలో పూర్తి చేసి పరిశోధన పత్రము సమర్పించగా ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిశోధన విభాగం గుర్తించి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ(పీహెచ్డీ ) నెంబర్ 45703 ప్రకటన విడుదల చేయడం జరిగింది.ఉజ్వల రామన్నపేట పట్టణంలోని విజ్ఞాన వర్ధిని హై స్కూల్ 1999–2000 లో పదవ తరగతి ఆపై పీజీ తో పాటు, ఇఫ్లు నందు పీజీడీ టీటీఈ మరియు ఎంఫిల్ పూర్తి చేసింది.ప్రస్తుతం ప్రభుత్వ గురుకుల డిగ్రీ కళాశాలలో ఫ్యాకల్టీ నందు ఇంగ్లీష్ లెక్చరర్ ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ పి హెచ్ డి పూర్తి చేయడానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఉజ్వల డాక్టరేట్ పొందిన సందర్భంగా కుటుంబ సభ్యులు,ఉపాధ్యాయులు,మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆత్మకూరులో డీసీసీబి బ్యాంక్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**

**ఆత్మకూరు (ఎం),ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో డిసిసిబి బ్యాంకును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య డీసీసీబీ చైర్మన్



కుంభం శ్రీనివాస్ రెడ్డి మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి,ఆర్డీవో కృష్ణారెడ్డి,ప్యాక్స్ చైర్మన్ జిల్లా శేఖర్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ లు మాజీ ఎంపీపీలు,మాజీ జెడ్పీటీసీ సభ్యులు,మండల అధికారులు మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీ సభ్యులు ప్రజా ప్రతినిధులు అఖిలపక్షం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడాలి

**మోత్కూరు, ఏప్రిల్ 17 (వార్త వేదిక సూర్య):** భారత రాజ్యాంగాన్ని కాపాడె దుకు ప్రతి ఒక్కరూ కృషి చేయవల్సిన అవసరం ఉందని జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కో..ఆర్డినేటర్ సుంకిశాల అనిల్ , సింగిల్ విండో చైర్మన్. పేలపూడి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు లు



అన్నారు. జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ భారత పరిరక్షణ ర్యాలీలో భాగంగా గురువారం రాత్రి మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో ర్యాలీ తీశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగంలో ఉన్నటువంటి ప్రజల స్వేచ్ఛా హక్కులను కాలరాస్తూ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. బా. జ.పా. కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణ చారి, మాజీ సర్పంచ్ సుధగాని పాండు, దెంకల యాదగిరి ఏలుగు మత్స్యగిరి ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది కిషోర్‌పై దాడికి నిరసనగా యాదగిరిగుట్ట కోర్టు విధులు బహిష్కరణ

**యాదగిరిగుట్ట,ఏప్రిల్ 17 (వార్త వేదిక సూర్య):** సూర్యాపేట కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న ఎం. కిషోర్ పై దాడికి నిరసనగా విధులు బహిష్కరించినట్లు యాదాద్రి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సూదగాని శ్రీహరి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు న్యాయవాదులపై దాడులు, హత్యా




ప్రయత్నాలు జరగకుండా న్యాయవాదుల రక్షణ చట్టం రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావాలని డిమాండ్ చేశారు, న్యాయవాది కిషోర్ పై దాడి చేసిన హంతకులను వెంటనే శిక్షించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మిరియాల వనమ రాజు ,న్యాయవాదులు పెంట రమేష్, కార్యదర్శి ఐరేణి కృష్ణ, కోశాధికారి దండబోయిన , గణేష్ యాదవ్, స్పోర్ట్స్, కల్చరల్ బి.రేణుక, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు శారసి సంతోష, శారసి ఆరుణ, బొందుగుల నవిత తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మకూరులో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** నేషనల్ హెరాల్డ్ విషయంలో కక్షపూరితంగా ఏఐసిసి అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చార్జిషీట్లో చేర్చడానికి నిరసిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. మోడీ అధికారంలోకి వచ్చాక ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారాని, త్యాగాల గాంధీ కుటుంబానికి చెందిన రాహుల్ గాంధీ, సోనియా గాంధీ కి దేశంలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక,రాహుల్ గాంధీ ప్రభంజనాన్ని తట్టుకోలేక, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని పార్లమెంట్లో పోరాటం చేస్తుంటే,అక్రమంగా ఈడి దాడులు,కేసులు పెట్టడం త్యాగాల కుటుంబాన్ని రోడ్డు పాలు చేయడం బాధాకరమన్నారు.మోడీ మతోన్మాద శక్తులతోటి ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యాన్ని రక్షించి, రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని, అందుకనే కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు గ్రామాలలో,పల్లెలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమంతో ముందుకెళ్తున్నారని అన్నారు.

రాబోయే రోజులలో మోడీకి అమిత్ షాకు బుద్ధి చెపుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి , డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ ధర్నాలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎదుగుదలను చూసి ఓర్వలేక అక్రమ కేసులు

**సోనియా,గాంధీ రాహుల్ గాంధీపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలి.**

**సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు నిరసిస్తూ కాంగ్రెస్ ధర్నా.**

**ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం.**

**ఎమ్మెల్సీ నల్లగొండ డిసిసి ప్రెసిడెంట్.**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):**

కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలపై అక్రమ కేసులు బనాయిస్తుందని ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ విమర్శించారు.

నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసిసి అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీపై ఈడి అక్రమంగా చార్జ్ షీట్ నమోదు చేయడానికి నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నల్గొండ లోని క్లాక్ టవర్ సెంటర్లో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.ఈడి, మోడీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ

నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి ఈడి ఏఐసీసీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు బనయించారని ఆరోపించారు.

కాంగ్రెస్, పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పాటు పడే పార్టీ అని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ పార్టీని బలహీనపరచడానికి బిజెపి కుట్రలు చేస్తుందని విమర్శించారు.

అందులో భాగంగానే కాంగ్రెస్ నేతలపై అక్రమ కేసులు పెడుతుందని ఆరోపించారు.కేంద్రంలో బిజెపి అరాచక పాలన సాగిస్తుందని ధ్వజమెత్తారు.

బిజెపి ప్రభుత్వంలో దేశ సంపదలంతా సంపన్నులు దోచుకుంటున్నారని ఆరోపించారు.దేశం మొత్తం కులగణన చేసి వారికి రావలసిన వాటా కోసం రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని తెలిపారు.

దీనిని జీర్ణించుకోలేక కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఈడిని అడ్డం పెట్టుకుని అక్రమ కేసులు బనయిస్తుందని ఆరోపించారు.

దేశ సంపదను దోచుకుంటున్న బిజెపి నాయకులు, సంపన్నులకు కొమ్ముకాస్తున్న వారిపై కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.ఎన్ని కుట్రలు పన్నిన రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు పోతూ అన్ని వర్గాల పేద ప్రజల హక్కుల కోసం పోరాడుతుందని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి



వచ్చిన తర్వాత అభివృద్ధి ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు పోతుందని తెలిపారు.

ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని చెప్పారు.ఈ ఐదు సంవత్సరాలే కాకుండా మళ్లీ వచ్చే ఐదు సంవత్సరాలు కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని స్పష్టం చేశారు.రాబోయే రోజుల్లో బిజెపికి ప్రజలు గుణపాఠం చెప్తారని, కేంద్రంలో ఆ ప్రభుత్వం పతనం అవుతుందన్నారు.దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సోనియాగాంధీ, రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, నాయకులు కేసాని వేణుగోపాల్ రెడ్డి, జూలకంటి శ్రీనివాస్, సమద్, బొజ్జ శంకర్, ఇంతియాజ్ హుస్సేన్, అల్లి సుభాష్ యాదవ్, శ్రీనివాస్, గాలి నాగరాజు, మామిడి కార్తీక్, ఇటికాల శ్రీనివాస్, ఇంతియాజ్ అలీ, గురీజ వెంకన్న, ఆలకుంట్ల మోహన్ బాబు, అమేర్, కరుణాకర్ రెడ్డి, కత్తుల కోటి, వంగాల అనిల్ రెడ్డి,దుబ్బ రూప, కందిమల్ల నాగమణి రెడ్డి, బొడ్డుపల్లి సుజాత, నాంపల్లి భాగ్య, దుబ్బ అశోక్ సుందర్, పెరిక వెంకటేశ్వర్లు, గుండగోని సాయి, కంచర్లకుంట్ల వెంకటరెడ్డి, గుండగోని సాయి, ఇబ్రహీం, పాదం అనిల్, బాబా, పూలే జయకుమార్, సూరెడ్డి సరస్వతి, సుజాత లక్ష్మి, లక్ష్మీ బాయ్, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**- 19న కార్మిక సంఘాల జిల్లా సదస్సు**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 17(వార్త వేదిక సూర్య):**

కార్మిక వ్యతిరేక 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షించాలని కోరుతూ మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జేయప్రదం కోసం ఏప్రిల్ 19న అల్ ట్రేడ్ యూనియన్ జిల్లా సన్నాహక సదస్సు టీఎన్జీవో భవన్ జరుగుతున్నదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య తెలిపారు.

గురువారం పద్మనగర్ లో పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గ సమావేశం మార్కండేయ గుడి దగ్గర జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మార్పు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పుతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు కార్మిక హక్కుల రక్షణ కోసం కనీస వేతనాలు పిఎఫ్ ,ఈఎస్ఐ, పెన్షన్ తదితర సౌకర్యాల కోసం కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ మే 20న దేశవ్యాప్తంగా సంఘటిత సంఘటిత రంగాల కార్మికులంతా సమ్మె నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆ సమ్మె నల్గొండ జిల్లాలో జయప్రదం కావడం కోసం ఏప్రిల్ 19 ఉదయం 10 గంటలకు టీఎన్జీవో భవన్లో సమ్మె సన్నాహక సదస్సు జరుగుతున్నదని దానిలో పవర్లుమ్ కార్మికు లందరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సిఐటియు పట్టణ నాయకులు అవుట రవీందర్, తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు గంజి నాగరాజు, కార్యదర్శి సూరపల్లి భద్రయ్య పెండెం రాములు పసునూరి యోగానందం, గంజి చంద్రయ్య కోమటి వెంకన్న , పున్న వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్వద్వినియోగం చేసుకోగలరు

**- మార్కెట్ అయనాల చైతన్య రెడ్డి**

**తుర్కపల్లి, ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):**

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండల దత్తాయపల్లి, వెంకటాపురం, మాదాపురం గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఐకెపి కేంద్రాల్లో దాన్యం అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, ఓబిసి జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, రాజారాం నాయక్, పట్టు నాయక్, ఏవో ఉమాశ్రీ, ఏపిఎం యాదగిరి, ఏఈవోలు జెస్సి, పృథ్వీరాజ్, సీసీ పరశురాములు, సెంటర్ ఇన్చార్జ్ లు



సరిత, స్వాతి ,శ్రీలత, గ్రామాల రైతులు, గ్రామ సంఘ బంధం అధ్యక్షులు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్**

**రామన్నపేట, ఏప్రిల్ 17(వార్తా వేదిక సూర్య):** సూర్యపేటలో బుధవారం అడ్వకేట్ ఎం కిషోర్ పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని మామిడి వెంకట్ రెడ్డి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది కేమ రామదాసులు డిమాండ్ చేశారు రామన్నపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదులపై రోజు రోజుకు దాడులు పెరిగిపోతు న్నాయని దాడులను అరికట్టే విధంగా ప్రభుత్వం వెంటనే న్యాయవాద రక్షణ చట్టాన్ని తీసుకొని రావాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఈ దాడికి



నిరసనగా సూర్యాపేట బార్ అసోసియేషన్, విధుల బహిష్కరణ మరియు వారు చేస్తున్న ఆందోళనకు సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నామని వారు అన్నారు న్యాయవాదులందరూ ఐక్యతగా ఉండి న్యాయవాద రక్షణ చట్టాన్ని సాధించు కోవాలన్నారు. ఈ సమావేశంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగతయ్య, యాదాసు యాదయ్య, గడ్డం నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త కాలనిలో లో-వోల్టేజ్ సమస్యను పరిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య :** మోటకొండురు మండల కేంద్రంలో గత 3 సంవత్సరాలు గా లో వోల్టేజ్ సమస్య తో ఇబ్బంది పడుతున్న 1,2,3,4, వార్డులలో ఉన్న ఈ సమస్య ను భూమండ్ల శ్రీనివాస్ ఎమ్మెల్యే ద్రుష్టి కి తిసుకెల్లడంతో వెంటనే స్పందించి నూతన 100 కే



వి ట్రాన్స్ఫార్మర్ ను మంజూరు చేయించారు. దానిని ఈరోజు ప్రారంభించారు. ఈ సమస్య ను పరిష్కరించిన ఆలేరు ఎమ్మెల్యే తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కాలని వాసులు ప్రత్యేక క్రుతజ్ఞతలు తెలిపారు జిల్లా విద్యుత్ అధికారి మండల విద్యుత్ అధికారి లైన్ మెన్ సత్తయ్య అస్టిస్టేంట్ లైన్ మెన్ రమేష్ కూడా క్రుతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు పట్టణ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య బీరకాయల రాములు బాల్ద సిద్ధులు లోడ మల్లేష్ కట్కూరి రఘు దామర మురళి బుగ్గ సత్తయ్య శివరాత్రి రాములు మల్గ శ్రీశైలం యంపల్ల చంద్రారెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘ శేఖర్ రెడ్డి ఆలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్ బాల్ద మధు గవ్వల సిద్ధులు బాల్ద సిద్ధులు గ్రామపంచాయతీ సిబ్బంది కారోబార్ బుగ్గ శ్రీశైలం భువనగిరి వెంకటేష్ వంగపల్లి బాబు బోగారం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# అవంతిపురం మార్కెట్ యార్డును పరిశీలించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 17 (వార్తా వేదిక సూర్య):** మిర్యాలగూడ మండలం అవంతిపురం మార్కెట్ యార్డు ను గురువారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి –బిఎల్ఆర్ మరియు సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ సందర్శించారు.




మార్కెట్ యార్డు లోని ఐ కె పిసెంటర్ మరియు మార్కెట్ పరిసరాలు సందర్శించి రైతులతో కలిసి మాట్లాడి ధాన్యం పరిశీలించారు ... అనంతరం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ.. మార్కెట్ కి వచ్చిన రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రతిఒక్కరికి సహకరించాలని సూచించారు. అలాగే మార్కెట్‌లో నూతన గోదామ్‌లు ఏర్పాటుపై చర్చించారు.అలాగే శనివారం, మంగళవారం నిర్వహించే సంతకి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.




# నకిరేకల్‌లో బడిబాట కార్యక్రమం

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 17 (వార్తా వేదిక సూర్య):**

నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని, పాఠశాలలో నూతనంగా నిర్మించిన కంప్యూటర్ గదిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# తారక్ 'డ్రాగన్'..

ప్రస్తుతం టాలీవుడ్‌లో హైప్ ఎక్కువగా ఉన్న ప్రాజెక్ట్‌లలో ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబినేషన్ టాప్‌లో ఉంటుంది. ఆర్ఆర్ఆర్ తర్వాత ఎన్టీఆర్ చేస్తున్న మోస్ట్ అవైటెడ్ సినిమాల్లో ఇది ఒకటి. అలాగే ప్రశాంత్ నీల్ కేజీఎఫ్, సలార్ లాంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత ఎన్టీఆర్‌తో చేస్తున్న ఫస్ట్ డైరెక్షన్ కావడంతో అంచనాలు ఊహించని స్థాయిలో ఉన్నాయి. ఈ సినిమాకు సంబంధించి రెగ్యులర్ షూట్ ఇప్పటికే మొదలైన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఇంటెన్స్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమా టైటిల్ 'డ్రాగన్' అని పరిశ్రమలో బలంగా వినిపిస్తోంది. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. హీరోయిన్‌గా కన్నడ బ్యూటీ రుక్మిణి ఎంపికైనట్లు సమాచారం.

టెక్నికల్ టీమ్ విషయానికి వస్తే.. ప్రశాంత్ నీల్ తన కేజీఎఫ్, సలార్ సినిమాలకు పనిచేసిన మేజర్ టెక్నీషియన్స్‌ను ఈ సినిమాకూ కొనసాగిస్తున్నారు. వీటన్నింటి మీదే సినిమా స్కేలు ఎలా ఉంటుందో అర్థమవుతోంది. మైత్రి మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. పాన్ ఇండియా లెవెల్‌లో దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఇక లేటెస్ట్ సమాచారం ప్రకారం ఈ నెల 22న ఎన్టీఆర్ షూట్‌కి జాయిన్ కాబోతున్నారు.

హైదరాబాద్‌లో భారీ షెడ్యూల్ ప్లాన్ చేశారు. ఏకధాటిగా మూడు వారాల పాటు కొనసాగనున్న ఈ షెడ్యూల్ మే 15న పూర్తవుతుంది. ఇందులో అత్యంత కీలకమైన యాక్షన్ సీక్వెన్స్‌ను తెరకెక్కించబోతున్నారు. ఈ యాక్షన్ ఎపిసోడ్ మొత్తం సినిమాలో హైలైట్ కానుందట. ఎంతో గట్టి ప్రిపరేషన్ తర్వాతే దీనిని తెరకెక్కించేందుకు ప్లాన్ చేసారని సమాచారం. ఎన్టీఆర్ ఈ పాత్ర కోసం బాడీ లాంగ్వేజ్‌తో పాటు బరువు కూడా తగ్గించినట్లు తెలిసింది. ఈ ప్రాజెక్ట్‌తో పాటుగా ఎన్టీఆర్ ప్రస్తుతం మరో హై బడ్జెట్ మూవీ వార్ 2లో కూడా నటిస్తున్న సంగతి తెలిసిందే. హృతిక్ రోషన్‌తో కలిసి బాలీవుడ్ యాక్షన్ యూనివర్స్‌లో అడుగుపెడుతున్న ఎన్టీఆర్, ఆ సినిమా షూటింగ్ కూడా కంప్లీట్ చేసుకుంటున్నాడు.

# 'డియర్ ఉమ' చిత్రాన్ని అందరూ చూసి సక్సెస్ చేయండి- సుమయ రెడ్డి

తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా 'డియర్ ఉమ' అనే చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. ఈ చిత్రంలో పృథ్వీ అంబర్ హీరోగా నటించారు. ఈ మూవీకి లైన్




ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన రాజ్ తోట కెమెరామెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పని చేశారు. ఇక ప్రమోషన్స్‌లో భాగంగా బుధవారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో.. రచయిత, నిర్మాత, హీరోయిన్ సుమయ రెడ్డి మాట్లాడుతూ .. 'అనంతపూర్ నుంచి వచ్చినందుకు చాలా గర్వంగా ఉంది. కొబ్బరికాయ కొట్టినప్పటి నుంచి గుమ్మడి కాయ కొట్టే వరకు సపోర్ట్ చేసిన మీడియాకు థాంక్స్. మీడియానే మా ఈవెంట్‌కు ముఖ్య అతిథి. సాయి రాజేష్ నేను చెప్పాల్సిందంతా చెప్పేశారు. తెలుగమ్మాయిలు ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలోకి ఎక్కువగా వస్తున్నారు. నేను ఓ అడుగు ముందుకు వేసి సినిమాని నిర్మించాను. అందరూ నాకు సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. నేను రాసిన, తీసిన షార్ట్ ఫిల్మ్‌కు మంచి ఆదరణ దక్కింది.

ఆ తరువాత సాయి రాజేష్ తో మళ్లీ డియర్ ఉమకు పని చేశాం. నాకు అండగా నిలిచిన మధు, చక్రవర్తిలకు థాంక్స్. నవీన్ వల్లే రదన్ మా ప్రాజెక్టులోకి వచ్చారు. ప్రతీ ఒక్కరూ వారి వారి డ్రీమ్ ప్రాజెక్టుకి పని చేసినట్టుగానే వర్క్ చేశారు. ప్రతీ మగాడి విజయం వెనుక ఆడది ఉన్నట్టే.. ప్రతీ అమ్మాయి విజయం వెనకాల ఓ అబ్బాయి ఉంటాడు. నగేష్ ఈ ప్రాజెక్ట్ స్టార్టింగ్ నుంచీ నాతో పాటే ఉన్నారు. మీ కోసం మీరు నిలబడకపోతే, మీ కోసం ఎవరూ నిలబడరు. ఎంతో కష్టపడి ఈ ప్రాజెక్ట్‌ను ఇక్కడి వరకు తీసుకు వచ్చాను. ఏప్రిల్ 18న మా చిత్రం థియేటర్లోకి రాబోతోంది. అందరూ చూసి సినిమాని విజయవంతం చేయండి' అని అన్నారు.

# 'బ్యాంక్ ఆఫ్ భాగ్యలక్ష్మి' ఫస్ట్ సింగిల్

దీక్షిత్ శెట్టి హీరోగా అభిషేక్ ఎమ్ దర్శకత్వంలో రూపొందుతున్న తెలుగు-కన్నడ బైలింగ్వల్ క్రైమ్ కామెడీ థ్రిల్లర్ 'బ్యాంక్ ఆఫ్ భాగ్యలక్ష్మి'. బృందా ఆచార్య హీరోయిన్ గా నటిస్తున్నారు. శ్రీ దేవి ఎంటర్‌టైనర్స్ బ్యానర్ పై హెచ్ కె ప్రకాష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఈ సినిమా ఫస్ట్ లుక్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది.

ఈ రోజు మేకర్స్ ఫస్ట్ సింగిల్ హర ఓం సాంగ్‌ని రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్స్ కిక్ స్టార్ట్ చేశారు. జుధాన్ శ్యాండీ ఈ సాంగ్‌ని డివైన్ వైబ్‌తో పవర్ ఫుల్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. ఆశ గురించి తెలియజేసే బట్టు విజయ్ కుమార్ లిరిక్స్ మీనింగ్ ఫుల్‌గా వున్నాయి. మంగ్లీ పవర్ ఫుల్ వోకల్స్ సాంగ్‌ని మరో స్థాయికి తీసుకెళ్ళాయి. ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్ అయ్యింది. ఈ చిత్రానికి అభిషేక్ జే డీవోపీగా పని చేస్తున్నారు. తేజస్ ఆర్ ఎడిటర్. రఘు మైసూర్ ప్రొడక్షన్ డిజైనర్.



# 'ఏ ఎల్ సీ సీ' ట్రైయిలర్ రిలీజ్

సినీ అభిమానులకు సంతోషకరమైన వార్త! యెల్ ఆర్ ఫిల్మ్ సర్క్యూట్స్ బ్యానర్‌పై లీలాధర్ రావు కోలా దర్శకత్వంలో రూపొందిన 'ఏ ఎల్ సీ సీ' (ఓ యూనివర్సల్ బ్యాచిలర్) సినిమా ట్రైయిలర్ విడుదలైంది. కడపలోని కే.ఎస్.ఆర్.ఎమ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత డా. చంద్ర ఓబులరెడ్డి ట్రైయిలర్‌ను రిలీజ్ చేశారు. ట్రైయిలర్ చూసిన ప్రేక్షకులు సినిమాను థియేటర్లలో చూసేందుకు ఉత్సాహంగా ఉన్నారు. దర్శకుడు లీలాధర్ రావు కోలా, హీరో జె.పి నవీన్‌లకు ఈ చిత్రం విజయాన్ని అందించాలని ఆశాభావం వ్యక్తమైంది. అదే సందర్భంలో, లీలాధర్ రావు తండ్రి జన్మదినోత్సవం సందర్భంగా జరిగిన శివానంద స్మరణ కార్యక్రమంలో వీరిద్దరినీ సన్మానించారు. ఈ కార్యక్రమానికి కందుల గ్రూప్ ఆఫ్ ఇన్స్టిటూషన్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, చిత్ర యూనిట్ సభ్యులతో సహా సుమారు 6,000 మంది హాజరయ్యారు. త్వరలో ఈ 'ఏ ఎల్ సీ సీ' సినిమా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటడానికి సిద్ధంగా ఉంది.





# కొత్త మార్గంలో రష్మిక

నేషనల్ క్రష్ రష్మిక మందన్న వరుస విజయాలను సొంతం చేసుకుంది. యానిమల్, పుష్ప 2, ఛావా సినిమాలతో బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాలను సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. ఇటీవల సల్మాన్ ఖాన్‌తో నటించిన సికిందర్ సినిమా నిరాశ పరచినా కూడా రష్మిక క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఆమె ఓకే చెప్పాలే కానీ బాలీవుడ్ నుంచే కాకుండా అన్ని భాషల సినిమా ఇండస్ట్రీ నుంచి ఒకేసారి అర డజను సినిమా ఆఫర్లు ఆమె ముందు ఉంటాయి. అంతటి క్రేజ్, స్టార్‌డంను దక్కించుకున్న రష్మిక మందన్న ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో కొత్తగా అడుగులు వేస్తూ, తనను తాను జనాలకు కొత్తగా చూపించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. సేమ్ టు సేమ్ ఒకేలా ఇప్పటి వరకు ఏ ఇండియన్ స్టార్ కూడా భాగస్వామ్యం కాని టెర్రిబ్లీ టైనీ టేల్స్‌తో జత కలిసింది. ఇండియాలో వారిని పరిచయం చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఒక ఆసక్తికర పోస్ట్‌ను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. చిన్న చిన్న కథలు చెప్పడం కోసం తాను ఎప్పుడూ ఆసక్తిగా ఉంటాను అని, అయితే ఆ కథలను చెప్పడం అనేది టెర్రిబ్లీ టైనీ టేల్స్ ద్వారా చాలా ఈజీ అంటూ రష్మిక మందన్న చెప్పుకొచ్చింది. తన సొంత స్టోరీ ఒకటి క్రియేట్ చేసి యానిమేటెడ్ అవతార్‌లతో రష్మిక షేర్ చేసింది. ఆ పోస్ట్‌లో ఉన్నది విజయ్ దేవరకొండ అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్న వారు చాలా మంది ఉన్నారు. మొత్తానికి సినిమా ఇండస్ట్రీలో వరుస విజయాలతో దూసుకు పోతున్న రష్మిక మందన్న సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. మిలియన్‌ల కొద్ది ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న రష్మిక మందన్న ఎన్నో కమర్షియల్ యాడ్స్‌లో నటించడం ద్వారా, పలు బ్రాండ్స్‌కి అంబాసిడర్‌గా వ్యవహరించడం ద్వారా కోట్ల రూపాలయను సొంతం చేసుకుంటున్న విషయం తెల్సిందే. ఇప్పుడు కొత్త జర్నీని మొదలు పెట్టి రష్మిక ఎంతో మంది సెలబ్రెటీలకు మార్గం సుగమం చేసింది. ఈమధ్య కాలంలో టైనీ టేల్స్ అనేది బాగా పాపులారిటీని సొంతం చేసుకున్నాయి. అందుకే రష్మిక ఈ దారిలో నడిచేందుకు గాను గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఉంటుందని సమాచారం. సికిందర్ సినిమాతో నిరాశ పరచిన రష్మిక మందన్న ఇదే ఏడాదిలో కుబేరా, ది గర్ల్ ఫ్రెండ్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్ హీరోగా రూపొందిన కుబేరా సినిమా విడుదలకు ముస్తాభవుతోంది. ఇప్పటికే సినిమా ప్రమోషనల్ కార్యక్రమాలు మొదలు అయ్యాయి. నాగార్జున కీలక పాత్రలో నటించడం ద్వారా ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి.



# విలేజ్ నేటివిటీ, వింటేజ్ సన్నివేశాలతో అందరికీ కనెక్ట్ అయ్యే 'మధురం' : హీరో ఉదయ్ రాజ్

ఆచార్య, ఆర్ఆర్ఆర్ లాంటి పలు క్రేజీ చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించి.. 'మధురం' చిత్రంతో హీరోగా పరిచయమవుతున్నారు ఉదయ్ రాజ్. రాజేష్ చికిలే దర్శకత్వం వహించారు. వైష్ణవి సింగ్ హీరోయిన్‌గా నటించింది. శ్రీ వెంకటేశ్వర ఎంటర్ టైన్మెంట్ పతాకంపై యం.బంగార్రాజు నిర్మించారు. 'ఏ మెమొరబుల్ లవ్' ట్యాగ్ లైన్‌తో టీనేజ్ లవ్ స్టోరీగా రూపొందిన ఈ చిత్రం ఏప్రిల్ 18న శుక్రవారం విడుదలవుతోంది. ఈ సందర్భంగా హీరో ఉదయ్ రాజ్ చిత్ర విశేషాలను గురించి ఇలా ముచ్చటించారు.

"చిన్నప్పట్నుంచీ చిరంజీవిపై ఇష్టం ఉండేది. ఆయన స్ఫూర్తితో సినిమాల్లోకి వచ్చాను. తర్వాత 'ఆచార్య' షూటింగ్ టైమ్‌లో ఆయన మాట్లాడటం గ్రేట్ ఎక్స్‌పీరియెన్స్. 12 ఏళ్లగా ఇండస్ట్రీలో ఉన్నా. ప్రతి డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్‌గా వర్క్ చేశా. చాలా సినిమాల్లో బ్యాక్‌గ్రౌండ్ ఆర్టిస్ట్‌గా నటించాను. బంగార్రాజు సపోర్ట్‌తో 'మధురం' చిత్రంలో హీరోగా చేశా. దర్శకుడు రాజేష్ చికిలేతో నాకు ఎప్పట్నుంచో పరిచయం ఉంది. ఆయన ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎక్సయిట్ అయ్యాను. నైంటీస్ బ్యాక్‌డ్రాప్ స్టోరీ ఇది. పదవ తరగతి అమ్మాయి, తొమ్మిదో తరగతి అబ్బాయి మధ్య నడిచే ప్రేమకథ చాలా అందంగా ఉంటుంది. ఇందులో మూడు డిఫరెంట్ వేరియేషన్స్‌లో కనిపిస్తాను. చిన్న పిల్లాడిగా, స్కూల్ స్టూడెంట్‌గా, మిడిల్ ఏజ్ వ్యక్తిగా మూడు గెటప్స్ వేయడానికి చాలా కష్టపడ్డా. కొన్ని సీన్లలో కొంచెం చబ్బీగా కనిపిస్తా. మళ్లీ సన్నగా అవడం కోసం ఫుడ్ తినడం మానేసి కొన్ని రోజులు కేవలం నీళ్లు మాత్రమే తాగాను. డైరెక్టర్, నేను చదువుకుంది జెడ్‌పీహెచ్ స్కూల్‌లోనే కావడంతో అప్పటి విశేషాలను గుర్తు చేసేలా ఈ చిత్రాన్ని రూపొందించాం. నైంటీస్‌లో స్కూల్స్ ఎలా ఉండేవి, అప్పటి పిల్లలు ఎలా బిహేవ్ చేశారనే వాటిపై కొన్ని రీసెర్చ్‌లు చేశాం. స్కూల్‌కి సైకిల్ వేసుకెళ్లి.. అమ్మాయి ముందు బ్రేక్ కొట్టడం, చేతులు వదిలేసి తొక్కడం లాంటి సీన్లతో పాటు విలేజ్ నేటివిటీ, వింటేజ్ సన్నివేశాలు అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటాయి. 90ల జనరేషన్‌కు పాత విషయాలను గుర్తుచేసేలా సినిమా ఉంటుంది. ఇందులో కథే హీరో అని భావిస్తారు. షూటింగ్ అంతా లైవ్ లొకేషన్‌లో చేశాం.

Printed, Published and Owned by POLOJU SRINIVASACHARY ,and Printed at SURYA DIGITAL PRINTERS, H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality,Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. Editor: POLOJU SRINIVASACHARY. RNI. Title-Code:- TELTEL12333, Cell:9985389183. Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com